వార్తా పత్రికలు
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం
సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్
ప్రెస్ మల్టీకలర్ వెబ్
ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా
ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్
మీడియాలో రిపోర్టింగ్- డిటిపి-
ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్-
సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్-
అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ
కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 12 విశాఖపట్నం, 14 అక్టోబరు 2022 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## విద్యాశాఖపై సీఎం జగన్ సమీక్ష



**అమరావతి:** పాఠశాల విద్యాశాఖపై తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. సీఎం ఆదేశాల మేరకు గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు ప్రగతిని విద్యాశాఖ అధికారులు వివరించారు. నాడు-నేడు కింద పనుల కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకూ రూ.1120 కోట్లు విడుదలయ్యాయి.

2023-24 విద్యా సంవత్సరంలో స్కూళ్లు తెరిచే నాటికి విద్యా కానుకను అందించేలా కచ్చితమైన ప్రణాళిక వేసుకున్నామని, ఇప్పటికే టెండర్ల ప్రక్రియ ప్రారంభించామని అధికారులు తెలిపారు. స్కూళ్ల నిర్వహణ అంశాలపై క్రమం తప్పకుండా సచివాలయ ఉద్యోగుల నుంచి నివేదికలు తెప్పించుకోవాలన్న సీఎం ఆదేశాలను అమలు చేస్తున్నామని, క్రమం తప్పకుండా నివేదికలు వస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

ఈ నివేదికలను అనుసరించి ఎలాంటి అలసత్వం లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు ఇచ్చే స్కీంకు సంబంధించి ట్యాబ్‌లు రావడం మొదలయ్యిందని అధికారులు తెలిపారు. లక్షన్నరకు పైగా ట్యాబ్‌లు అందుబాటులో ఉన్నాయని, మిగిలినవి కూడా త్వరలోనే వస్తున్నాయని అధికారులు వెల్లడించారు.

ట్యాబ్‌లు వచ్చాక దాంట్లోకి కంటెంట్‌ను లోడ్ చేసే పనులు కూడా వెంటనే మొదలు కావాలని సీఎం అన్నారు. 8వ తరగతి విద్యార్థులకు, టీచర్లకు కలిపి మొత్తంగా 5,18,740 ట్యాబ్‌లు ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ముందుగా టీచర్లకు పంపిణీ చేసి, అందులో కంటెంట్‌పై వారికి అవగాహన కల్పిస్తామని అధికారులు తెలిపారు. అంతేకాక బైజూస్ ఇ-కంటెంటును 4 వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ అందిస్తామన్నారు. ట్యాబ్‌లు పొందిన వారు కాకుండా ఈ తరగతులకు చెందిన మిగిలిన విద్యార్థులు కూడా అందుబాటులోకి తీసుకు రావడానికి విద్యార్థులు తమ ఇంట్లో ఉన్న సొంత ఫోన్లలో ఈ కంటెంటును డౌన్‌లోడ్ చేసే అవకాశం కల్పిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. దీంతో పాటు పాఠ్యపుస్తకాల్లో కూడా ఈ కంటెంట్ పొందుపరచాలని అధికారులకు సీఎం ఆదేశించారు. డిజిటల్ పద్ధతుల్లోనే కాకుండా హార్డ్ కాపీల రూపంలో కూడా ఈ కంటెంట్ అందుబాటులో ఉంటుందన్న సీఎం.. ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు.

మార్కెట్లో బయట వేల రూపాయల ఖర్చయ్యే కంటెంట్‌ను ఉచితంగా వారి వారి సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేస్తున్నామని అధికారులు తెలిపారు. దురదృష్టవశాత్తూ దీన్నికూడా వక్రీకరించి కొన్ని మీడియ సంస్థలు కథనాలు రాస్తున్న విషయంపై సమావేశంలో ప్రస్తావన కొచ్చింది. విద్యా సంబంధిత కార్యక్రమాలు, వారికి మంచి చేసే

(మిగతా 2లో)

## సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌పై వైజాగ్ స్టీల్‌లో వెబినార్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గురువారం సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా మరియు ఆర్ఐఎన్ఎల్ ఓపెన్ ఛాలెంజ్ ప్రోగ్రామ్-1 (ఓసీపీ-1లో ఔట్‌రీచ్ వెబ్‌నార్‌ను నిర్వహించాయి. ఓసీపీ-1 ప్రోగ్రామ్ 20 సెప్టెంబర్ 2022న ప్రారంభించబడింది. పై ఓపెన్ ఛాలెంజ్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఔట్‌రీచ్ వెబ్‌నార్ , ఆర్ఐఎన్ఎల్ నుండి ఛాలెంజ్ ప్రోగ్రామ్ స్టేట్‌మెంట్‌లపై మరింత అంతర్దృష్టిని, మరింత అవగాహన కలుగ చేశారు.

డా. సురేష్ బాతా, అదనపు. డైరెక్టర్ & ఓఐసీ (ఆఫీసర్ ఇన్ ఛార్జి), ఎస్‌టీపీఐ-విశాఖపట్నం, ముందుగా డెలిగేట్లను స్వాగతించారు మరియు ప్యానలిస్ట్‌ను పరిచయం చేశారు.

డాక్టర్ పి.చంద్ర శేఖర్, జీఎం/ఆర్ఐఎన్ఎల్, ఓపెన్ ఛాలెంజ్ ప్రోగ్రామ్‌లో ఎదురైన సమస్య ప్రకటనల వివరణాత్మక సారాంశాన్ని వివరించారు.

ఎకె సక్సేనా, డైరెక్టర్ (ఆపరేషన్స్), ఆర్ఐఎన్ఎల్ & ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ గ్రూప్ సభ్యుడు, కల్పతరు, స్టార్టప్‌లు అభివృద్ధి చెందడానికి సంపూర్ణ ఇంక్యుబేషన్ సదుపాయాన్ని అందించడంపై ఉద్ఘాటించారు. "ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ కావడంతో, ఆర్ఐఎన్ఎల్ స్టార్టప్‌లకు వినూత్న పరిశ్రమ 4.0 ఉత్పత్తులు మరియు పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి మరియు అందించడానికి విస్తృత పరిధిని, అవకాశం అందిస్తుంది" అని సక్సేనా పేర్కొన్నారు.

ఉజ్వల్ రామదుర్గ్, సొల్యూషన్ కన్సల్టెంట్



సిమెన్స్ లిమిటెడ్. ఉక్కు పరిశ్రమ కోసం పరిశ్రమ 4.0 యొక్క ఔచిత్యాన్ని, డిజిటల్ ట్విన్స్ (సిమ్యులేషన్ ) , ఉక్కు పరిశ్రమకు ఔచిత్యంపై ప్రత్యేక దృష్టిని అందించారు.

అనిల్ కుమార్ కదమ్, డైరెక్టర్-ఎకోస్ట్రక్చర్ & సైబర్ సెక్యూరిటీ, ష్నైడర్ ఎలక్ట్రిక్, ఇండస్ట్రియల్ ఐఓటి (ఇంటర్నెట్ అఫ్ థింగ్స్)యొక్క ఔచిత్యంపై ఒక ప్రదర్శనను అందించారు, ప్రిడిక్టివ్ మరియు ప్రిస్క్రిప్టివ్ మెయింటెనెన్స్ కోసం దీని అప్లికేషన్ల గురించి వివరించారు.

ఎస్‌టిపిఐ యొక్క 21వ సీఓఈ (సెంటర్ అఫ్ ఎక్సెన్స్ ) అయిన సీఓఈ కల్పతరు, ఆర్ఐఎన్ఎల్ సహకారంతో రూపొందుతున్న ఒక ప్రత్యేకమైన ప్రాజెక్ట్ అని ఎస్‌టిపిఐ డైరెక్టర్ సివిడి రాంప్రసాద్ తెలిపారు. అనేక స్టార్టప్‌లు ఆర్ఐఎన్ఎల్ సమస్య స్టేట్‌మెంట్‌లపై పని చేయడానికి విశేష ఆసక్తిని కనబరుస్తున్నాయని కూడా ఆయన చెప్పారు.

ఉజ్వల్ రామదుర్గ్, అనిల్ కుమార్ కదమ్, సివిడి రాంప్రసాద్, ఎ.వి.మల్లేశ్వరరావు మరియు విద్యా సంస్థలు, స్టార్టప్ కమ్యూనిటీ మరియు పరిశ్రమల ప్రతినిధులు వర్చువల్ మోడ్‌లో వెబ్‌నార్‌లో పాల్గొన్నారు.

## రుషికొండ తవ్వకాలపై ఏదో దాస్తున్నారు ! జగన్ సర్కార్ పై హైకోర్టు వ్యాఖ్య



ఏపీ కార్యనిర్వాహక రాజధానిగా వైసీపీ సర్కార్ ప్రతిపాదిస్తున్న విశాఖపట్నంలోని రుషికొండపై జరుపుతున్న తవ్వకాల వ్యవహారం మరోసారి హైకోర్టు ముందుకు వచ్చింది. ఇవాళ దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ప్రభుత్వంపై అనుమానాలు వ్యక్తంచేసింది. ముఖ్యంగా రుషికొండపై గతంలో అనుమతిచ్చిన దానికి భిన్నంగా తవ్వకాలు జరుపుతున్నారన్న అంశంపై కీలక వ్యాఖ్యలు చేసింది.

రుషికొండపై గతంలో 9.2 ఎకరాల్లో తవ్వకాలు జరిపేందుకు అనుమతి ఇవ్వగా.. ప్రభుత్వం మాత్రం 20 ఎకరాలు తవ్వేసిందని పిటిషనర్ అయిన టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హైకోర్టు దృష్టికి తెచ్చారు. దీనికి సాక్ష్యంగా తాజా గూగుల్ మ్యాప్ లను సమర్పించారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ అటవీశాఖ దీనిపై కమిటీ నియమించేందుకు ఏపీ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. దీనిపై స్పందించిన హైకోర్టు ప్రభుత్వ తీరుపై అనుమానాలు వ్యక్తం చేసింది.

రుషికొండపై జరుపుతున్న తవ్వకాలకు సంబంధించి ప్రభుత్వం ఏదో దాస్తోందని హైకోర్టు వ్యాఖ్యానించింది. రుషికొండ తవ్వకాలపై కేంద్రం కమిటీ వేస్తానంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రభుత్వాన్నిప్రశ్నించింది. అలాగే గూగుల్ మ్యాప్ లపై స్పందిస్తూ.. ఫొటోలు అబద్ధం చెబుతాయా అని హైకోర్టు నిలదీసింది. దీంతో ప్రభుత్వ న్యాయవాది నిరంజన్ రెడ్డి ఇరుకునపడ్డారు. చివరికి దీనిపై వివరణ ఇచ్చేందుకు గడువు కావాలని హైకోర్టును ఆయన కోరారు. దీంతో విచారణను నవంబర్ 3కు వాయిదా వేసింది.

## మ్యుటేషన్లు వేగవంతం చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మ్యుటేషన్లు వేగవంతం చేయాలని సిసిఎల్ఎ జాయింట్ సెక్రటరీ ఏ. ఎండి. ఇంతియాజ్ ఆదేశించారు. పట్టాలు, మ్యుటేషన్లు, తదితర వాటిపై గురువారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అర్జీలపై పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జగనన్న శాశ్వత భూ హక్కు కు సంబంధించిన భూ రీ సర్వే అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలన్నారు. మ్యుటేషన్లు, పట్టాలకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. పలు అంశాలపై ఆయన చర్చించారు.

జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ కె.యస్ విశ్వనాథన్, డిఆర్ఓ శ్రీనివాస్ మూర్తి, ఆర్డీఓలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, భూ సర్వే అండ్ లాండ్ రికార్డులు శాఖ సహాయ సంచాలకులు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలోనూ జియో 5జీ సేవలు!

**విజయవాడ:** దేశంలోని నాలుగు నగరాల్లో 5జీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన రిలయన్స్ జియో ఇప్పుడు ఏపీపై దృష్టిసారించింది. వీలైనంత త్వరగా ఏపీలోని ముఖ్యమైన నగరాల్లో సేవలు ప్రారంభించాలని యోచిస్తోంది. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతితో పాటు కొన్ని ప్రధాన పట్టణాల్లో 5జీ సర్వీసులను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఆ తర్వాత దశల వారీగా రాష్ట్రం మొత్తం సేవలను విస్తరించనుంది. జియో 5జీ సేవలు ప్రస్తుతం ముంబై, కోల్‌కతా, ఢిల్లీ, వారణాసిలలో అందుబాటులో ఉన్నాయి.

జియో ఖాతాదారులు 5జీ సేవలను పొందేందుకు 'జియో వెల్కమ్ ఆఫర్'ను తీసుకొచ్చింది. ఈ ఆఫర్ కింద 1జీబీపీఎస్ వేగంతో అపరిమిత డేటా లభిస్తుంది. వెల్కమ్ ఆఫర్ టారిఫ్‌ల గురించి అధికారికంగా ఇంకా వెల్లడించలేదు. అయితే, ఈ ఆఫర్‌లో భాగంగా రూ. 239తో కనీస రీచార్జ్ ప్లాన్‌ను తీసుకొస్తున్నట్టు జియో తెలిపింది. దీనికంటే తక్కువ ప్లాన్ (ప్రీపెయిడ్, పోస్టుపెయిడ్)తో రీచార్జ్ చేసుకునే యూజర్లకు వెల్కమ్ ఆఫర్ వర్తించదు. ఫలితంగా ఉచితంగా 5జీ సేవలను వినియోగించుకోలేరు. ఈ ప్లాన్ 4జీ డేటాతో వస్తుంది. 5జీ సేవలు అందుబాటులో లేకుంటే ఆ ప్లాన్‌లో ఆఫర్ చేసిన వాస్తవ 4జీ డేటాను వినియోగించుకోవచ్చు.

ప్రస్తుతం జియోకు 42.5 కోట్ల మంది

(మిగతా 2లో)

## భీమిలి డంపింగ్ యార్డును సందర్శించిన జివిఎంసి కమిషనర్



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి ఎంఎస్ఎఫ్ లోని చెత్తను కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలించాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన భీమిలి జోన్ పరిధిలోని 2, 3, 4వ వార్డులలో ఆయా వార్డు కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, జి. అప్పలకొండ, డి. కొండబాబు తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ భీమిలి డంపింగ్ యార్డును సందర్శించి డంపింగ్ యార్డులో తడి-పొడి వ్యర్థాలను ఏ విధంగా వేరు చేస్తున్నారు. సేంద్రియ ఎరువు తయారు చేయు విధానాన్ని అడిగితెలుసుకున్నారు. డంపింగ్ యార్డులో సుమారు 10వేల టన్నుల వ్యర్థాలు ఉన్నాయని, యుద్ధ ప్రాతిపదికన జివిఎంసి టిప్పర్లను ఉపయోగించి కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రధానంగా జోన్ లో క్లాప్ వాహనాల పనితీరు, సమయ పాలన, ఎన్ని వాహనాలు వార్డులో ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత సమయానికి క్లాప్ వాహనాలు విధులలో ఉండి ఇంటింట చెత్త సేకరించేలా చూడాలని అధికారులను అదేశించారు. డంపింగ్ యార్డులో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావును కమిషనర్ ఆదేశించారు. డంపింగ్ యార్డు విస్తరణ యొక్క వివరాలు మ్యాప్ ద్వారా తెలియపరచాలని సహాయక ఇంజనీరును ఆదేశించారు. నివాసితుల ప్రాంతానికి దగ్గరగా ఉన్నందున డంపింగ్ యార్డు నుండి విపరీతంగా దుర్గంధం వస్తున్నందున ప్రజలకు ఇబ్బందిగా ఉందని అందుకు డంపింగ్ యార్డు ను మరొక చోటుకు మార్చాలని, పంచాయితీ ఉన్నప్పటి సిబ్బందే ఇక్కడ ఉన్నందున, పారిశుధ్య పనులు నిర్వహించుటకు సిబ్బంది తక్కువగా వున్నారని, సేంద్రీయ ఎరువు తయారీకి కూడా సిబ్బంది అవసరమని కార్పొరేటర్లు, జోనల్ కమిషనర్ తమ దృష్టికి తీసుకు వచ్చారని, వాటిని కమిషనర్ పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.

చెల్లపేట చెరువులో పూడికలు

(మిగతా 2లో)

మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)
ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718
మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.
ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.
అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.
సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.
లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.
పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.
24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.
వివరములకు సంప్రదించండి.
9393949345, 8247526179

(మొదటి పేజీ తరువాయిలు)

## విద్యాశాఖపై సీఎం జగన్ సమీక్ష

నిర్ణయాలను కూడా రాజకీయాల్లోకి లాగడం అత్యంత దురదృష్టకరమన్న సీఎం అన్నారు. స్కూలు పిల్లలనుకూడా రాజకీయాలను నుంచి మినహాయించడంలేదని, వారిని కూడా అందులోకి లాగుతున్నారని సీఎం అన్నారు.

**నాడు-నేడు రెండో విడత పనుల పరిస్థితిని సీఎంకు వివరించిన అధికారులు**

స్కూళ్లలో నాడు-నేడు కింద కల్పించిన సౌకర్యాలు, వాటి నిర్వహణపై ఆడిట్ చేయించామన్న అధికారులు, ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే చర్యలు తీసుకునే విధానాన్ని అమలు చేస్తున్నామన్న అధికారులు, తరగతి గదులను డిజిటలైజేషన్ చేస్తున్నందున ప్రతి స్కూల్లో కూడా ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్న సీఎం. జనవరి-ఫిబ్రవరి నాటికి ప్రతి స్కూల్లో కూడా ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు అవుతుందన్న అధికారులు

ఆడిట్‌లో గుర్తించిన అంశాలన్నింటిపై కూడా దృష్టిపెట్టాలన్న సీఎం. మరింత పకడ్బందీగా విద్యాకానుక అందించడానికి చర్యలు తీసుకుంటున్న అధికారులు. వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించి టెండర్ల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందన్న అధికారులు. ఏప్రిల్ నాటికే విద్యాకానుక కిట్లను సిద్ధంచేస్తున్నామన్న అధికారులు. పిల్లలకు ఇచ్చే యూనిఫారం క్లాత్ సైజును పెంచేందుకు సీఎం అంగీకారం.

అలాగే స్టిచ్చింగ్ ధరలు కూడా పెంచేందుకు సీఎం అంగీకారం. ప్రస్తుతం జతకు రూ.40 ఇస్తుండగా, ఇకపై రూ. 50 ఇవ్వనున్న ప్రభుత్వం. అలాగే 1వ తరగతి నుంచి 6వ తరగతి వరకూ మీడియం సైజు స్కూలు బ్యాగు, 6 నుంచి 10వ తరగతి వరకూ పెద్ద బ్యాగు ఇస్తున్నామన్న అధికారులు. నాణ్యతను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ సంస్థను థర్డ్ పార్టీగా పెడుతున్నట్టు తెలిపిన అధికారులు. షూ సైజులు కూడా ఇప్పుడే తీసుకుని ఆ మేరకు షూలను నిర్ణీత సమయంలోగా తెప్పిస్తామన్న అధికారులు. అంగన్వాడీ పిల్లలు పీపీ%--%1,2 పూర్తిచేసుకోగానే వారు స్కూళ్లలో తప్పకుండా చేర్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు. ప్రభుత్వ పాఠశాలలపై వక్రీకరణలు ఒక స్థాయికి మించి చేస్తున్నారు: సీఎం. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లిషు మీడియంను చదవలేక మానేస్తున్నారన్నట్టుగా వక్రీకరణలు చేస్తున్నారు: సీఎం. ఇలాంటి వక్రీకరణలు చేయడం వెనుక ఉద్దేశం ఏంటి? మంచి మాటలు చెప్పి.. పిల్లల భవిష్యత్తుకు నైతిక స్థైర్యాన్ని ఇవ్వాల్సిన వాళ్లు ఇలాంటి వక్రీకరణలు చేస్తున్నారు: సీఎం. స్కూళ్ల మరింత మెరుగైన నిర్వహణ కోసం, మండల విద్యాశాఖ అధికారితో పాటు మరో అధికారిని పెడుతున్నామన్న అధికారులు. సెర్ప్‌లో పనిచేస్తున్న (ఏపీఎం) అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లను నాన్ అకడమిక్ వ్యవహారాలను పర్యవేక్షించడానికి నియమిస్తున్నామన్న అధికారులు. అక్టోబరు17 నుంచి కూడా ఈ విధానం అమల్లోకి వస్తుందన్న అధికారులు.

**.జగనన్న గోరుముద్ద పథకంపైనా సీఎం సమీక్ష**

నేరుగా స్కూళ్లకే సార్టెక్స్ బియ్యం పంపిణీ. కోడిగుడ్లు పాడవకుండా ఉండేందుకు అనుసరించదగ్గ విధానాలపైనా చర్చ. మధ్యాహ్న భోజనం నాణ్యతను కచ్చితంగా పాటించాలన్న సీఎం

**విద్య, వైద్య, వ్యసాయం రంగంలో విప్లవాత్మక మార్పు**

విద్యా, వ్యవసాయం, ఆరోగ్యం రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం: సీఎం. ఈ మూడేళ్లలో ఈ మూడు రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చాం. ఎన్నడూలేని రీతిలో డబ్బు ఈ మూడురంగాలపై ఖర్చుచేశాం. ప్రభుత్వం తలెత్తుకుని గర్వంగా చెప్పుకునేట్టుగా ఈ మూడు రంగాల్లో పనులు చేశాం. ఇంత చేస్తున్నా.. దురదృష్టవశాత్తూ రాష్ట్రంలో రాజకీయాలు చాలా అన్యాయంగా నడుస్తున్నాయి. ఓ వర్గ మీడియా నిరంతరం దుష్ప్రచారం చేస్తోంది. ఇలాంటి వాటిని ఎదుర్కొంటూ లక్ష్యాలవైపు అడుగులు వేయాలి: అధికారులకు సీఎం నిర్దేశం.

ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పాఠశాల విద్యాశాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్ కుమార్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఎం వి శేషగిరిబాబు, స్టేట్ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ (ఎస్ఎస్ఏ) బి శ్రీనివాసులు, విద్యాశాఖ సలహాదారు ఏ మురళీ, నాడు నేడు కార్యక్రమం డైరెక్టర్ డాక్టర్ ఆర్ మనోహరరెడ్డి, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్(ఎస్‌సీఈఆర్‌టి) బి ప్రతాప్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీలోనూ జియో 5జీ సేవలు!

కష్టమర్లు ఉన్నారు. తాము ప్రారంభించనున్న 5జీ సేవల ద్వారా దేశంలో హెల్త్ కేర్, స్కిల్ డెవలప్‌మెంట్, ఎడ్యుకేషన్, అగ్రికల్చర్ వంటి అనేక రంగాలు మరింత ప్రగతి సాధిస్తాయని జియో విశ్వసిస్తోంది. 4జీ సేవలను అందించటంలో తన ఆధిపత్యాన్ని చాటుకున్న జియో 5జీ వేగంలోనూ దుమ్మురేపుతోంది. 5జీ డేటా వేగం గణాంకాలను ఇంటర్నెట్ టెస్టింగ్ సంస్థ ఊక్లా విడుదల చేసింది. దీని ప్రకారం రిలయన్స్ జియో 598.58 ఎంబీపీఎస్ డౌన్ లోడింగ్ వేగాన్ని నమోదు చేసింది.

## భీమిలి డంపింగ్ యార్డును సందర్శించిన జివిఎంసి కమిషనర్

తీయనందున చెరువు నీరు బయటకు పోయే మార్గం లేనందున చెరువు దుర్గంధం వెదజల్లుతుందని, దీని వలన చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలుకి ఇబ్బంది కలుగుతున్నందున వెంటనే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి చెరువులోని నీరు బయటకు వెళ్ళే మార్గాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెరువు వైశాల్యం యొక్క మ్యాప్ వివరాలు తెలపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జమ్మి చెరువు యొక్క అవుట్ లైను, తోట వీధి బీచ్ ప్రాంత ప్రజలు వాడుతున్న మురుగునీరు బీచ్ లో ఎక్కడ కలుస్తుందో స్వయంగా పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. జేసిపి తో మంగమారి నివాసితుల ప్రాంతం యొక్క వాడుక నీరు పారు ప్రదేశాన్ని కమిషనర్ పరిశీలించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు, జోనల్ కమిషనర్ వెంకట రమణ, కార్య నిర్వాహక ఇంజినీరు రత్నాల రాజు, ఎసిపి శాస్త్రి, ఎఎంఓహెచ్ డాక్టర్ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయుడు, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గోశాలలను ఆదరించండి : గోవులను రక్షించండి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** అనాథ శరణాలయాలు స్వచ్ఛంద సేవా సంస్థలకు ఈ రోజుల్లో చాలా మంది వారి వారి సందర్భాలను పురస్కరించుకొని తమ వంతు తమ స్థాయి గా సహకరిస్తున్నారు. చాలా అద్భుత విషయం.

అలాగే హిందువులకు గోవు దేవత ,తాకితే చాలు అని చూస్తాం .ఒక అరటి పండు తినిపిస్తే చాలు అనుకుంటాం. అంత వరకే మనం చేయగలిగింది. కానీ కొందరు మహానుభావులు గోశాలలను నిర్వహిస్తూ వాటి ఆవాసానికి ఆహారానికి ఆరోగ్యానికి ఒక్కరుగా శ్రమిస్తున్నారు. వారికి కూడా మన చేయి ఏదో రూపంలో అందిస్తే,గోవు నడిచిన చోట సుభిక్షం, అందరికీ పెట్టేవాడు దేవుడు,మీరూ పెట్టగలుగుతున్నారు అంటే ??

కాకినాడ నగర నడిబొడ్డున గోవులను మూగ జీవాలను సంరక్షించేందుకు SPCA ఉంది. అక్రమ రవాణాలో పట్టుకున్న గోవులు మొత్తం 350 పైన ఉంటాయి. SPCA 2.7 ఎకరాల విస్తీర్ణంలో ఆవులకు రోజు ఆహారం కోసం పశు గ్రాసం(పచ్చగడ్డిఎండుగడ్డిదాణా) కోసం మరియు వైద్యఖర్చులు కోసం బారీగా ఖర్చ అవుతుంది. అదీ కాక వాటి యేగ క్షేమాలు కోసం నలుగురు పని మనుషులు వీరికి జీత భత్యాలు ఖర్చు అదనం..ఈ గోషాల పూర్తిగా దాతల సహకారంతో మాత్రమే నడుస్తుంది.

ఇప్పుడు ఈ ఏరియా లో ఇంకా వరి కోతలు అవ్వక పశుగ్రాసం సమస్య ఉంది. అన్ని ఆవులకు కలిపి రోజుకి ఒక ట్రాక్టర్ ఎండుగడ్డి మరియు పచ్చ గడ్డి అవసరం అవుతుంది. దాతల విరాళాలు తగ్గడంతో దాని ప్రభావం పశుగ్రాసం మీద పడింది. ఆవులకు ఆహారం తగ్గడంతో గడ్డి కొరత వల్ల నోరు లేని జీవాలు నీరసపడిపోతున్నాయి. వాటి ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంది. ధార్మిక కోణంలో అయినా సేవా తత్పరతతో అయినా ముందుకు రావాలని మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాము..

మీ పెళ్ళి, పుట్టినరోజు,శుభకార్యం, ఇలా మీ ప్రత్యేకమైన రోజున పశుగ్రాసం కొరకు ఎంతోకొంత సహాయం చేయండి. ఒకరోజు మూగజీవాల ఆకలి తీరుతుంది

మూగ జీవాలను ఆదుకోవడం , దైవాన్ని అందుకోవడం

ధాన్యం మనకి ,గడ్డి గోవుకు, ఆదుకుందాం. అప్పుడు మాత్రమే మన జన్మ ధన్యం.

## నాందేడ్-బ్రహ్మపూర్ మధ్య ప్రత్యేక రైళ్లు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 15, 22 మరియు 29 తేదీలలో మధ్యాహ్నం 3.25 నిమిషాలకు నాందేడు-బ్రహ్మపూర్ మధ్య ప్రత్యేక రైళ్ల 07431 నెంబరుతో బయల్దేరతాయని ఇవి మరుసటి దినం ఉదయం 9.25 నిమిషాలకు దువ్వాడ రైల్వేస్టేషన్ చేరుకుంటాయని అలాగే నెంబరు 07432 గల ప్రత్యేక రైళ్ల బ్రహ్మపూర్‌లో ఈనెల 16,23,30 తేదీలలో సాయంత్రం 4.30 గంటలకు బయల్దేరి రాత్రి 9.35 నిమిషాలకు దువ్వాడ చేరుకుని అక్కడి నుండి బయల్దేరి సోమవారం సాయంత్రం 3.45 గంటలకు నాందేడ్ చేరుకుంటాయని తూర్పుకోస్తా రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి తెలిపారు. పండుగ రద్దీని తట్టుకునేందుకు వీలుగా నడపబోతున్న ఈ రైళ్ల బ్రహ్మపూర్, పలాస, శ్రీకాకుళం రోడ్డు, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, రాయనపాడు, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, ఖాజీపేట్, సికింద్రాబాద్, మేడ్చల్, కామారెడ్డి, నిజమాబాద్, బాసరా, ధర్మాబాద్, ముద్ఖేడ్ స్టేషన్ల వద్ద నిలుస్తాయని ఈ రైళ్లలో ఒక మొదటి తరగతి ఏసీ, ఒక రెండవ తరగతి ఏసీ, ఆరు మూడవ తరగతి ఏసీ, మూడు స్లీపర్, రెండు సాధారణ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని ఆయన తెలిపారు.

## తెలుగు రాష్ట్రాలలో అసెంబ్లీ సీట్ల పెంపు...కేంద్రానికి సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ:** రెండు తెలుగు రాష్ట్రాలలో విభజన చట్టానికి లోబడి సీట్ల సంఖ్యను పెంచాల్సి ఉండగా గత ఎనిమిదిన్నర ఏళ్ళుగా కేంద్రం ఏ మాత్రం పట్టించుకోవడంలేదని అదే 2019లో జమ్మూ కాశ్మీర్ ని విభజించిన నేపథ్యంలో అక్కడ సీట్ల పెంపు కోసం డీ లిమిటేషన్ కమిటీని వేసిందంటూ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ మీద సుప్రీం కోర్టులో గురువారం విచారణ జరిగింది.

ఈ సందర్భంగా కేంద్రానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ విషయం మీద నాలుగు వారాల లోగా కేంద్రం సమాధానం చెప్పాలని ఆదేశిస్తూ ఈ నోటీసులు జారీ చేశారు. ఇదిలా ఉండగా ఈ పిటిషన్ ని సెప్టెంబర్ నెలలోనే విచారణకు సుప్రీం కోర్టు స్వీకరించింది. న్యాయమూర్తులు జస్టిస్ కేఎం జోసెఫ్ జస్టిస్ హృషికేశ్ రాయ్తో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ కేసుని విచారిస్తోంది.ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం ఏపీలో ఉన్న 175 సీట్లను 225గా పెంచాలని అలాగే తెలంగాణాలో ఉన్న 119 సీట్లను 153కి పెంచాలని ఉంది. అయితే కేంద్రం వాదన వేరేగా ఉంది. 2026 తర్వాత వచ్చే జనాభా లెక్కల ఆధారంగానే నియోజక వర్గాలను పునర్వ్యవస్థీకరించాలన్న సీలింగ్ ఉందని కేంద్రం చెబుతూ వస్తోంది. పైగా సీట్ల పెంపు చేయాలీ అంటే రాజ్యాంగ సవరణ చేయాలని కూడా అంటోంది.

అయితే ఏపీని రెండుగా విభజించి పునర్వ్యవస్థీకరణ చట్టం ఆమోదించినపుడే రాజ్యాంగం ఆమోదం లభించిందని వేరేగా సీట్ల పెంపునకు అవసరం లేదని తెలుగు రాష్ట్రాలు వాదిస్తూ వస్తున్నాయి. ఇదిలా ఉంటే జమ్మూ కాశ్మీర్ తో పాటు ఈశాన్య రాష్ట్రాలైన అసోం మణిపూర్ అరుణాచల్ ప్రదేశ్ మణిపూర్ నాగాలాండ్ లను కలుపుకుని నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణకు ఒక నోటిఫికేషన్ని కేంద్ర న్యాయ శాఖ ఇచ్చేసింది. దానికి ఎలాంటి అవాంతరాలు లేనపుడు తెలుగు రాష్ట్రాలకే ఎందుకు అంటూ ఈ పిటిషన్ దాఖలైంది.

అంతే కాదు ఈ రకమైన వివక్ష చూపడం రాజ్యాంగంలోని 14 19 21వ అధికరణలను ఉల్లఘించడమే అని కూడా పిటిషనర్ తరపున న్యాయవాది రావు రంజిత్ వాదించారు. ఇప్పటిదాకా నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ చేయకపోవడం కంటే జాప్యం వేరేది ఉండదని అంటున్నారు. దీంతో సుప్రీం కోర్టు కేంద్రానికే ఈ విషయం మీద జవాబు చెప్పమని కోరింది.మరి కేంద్రం ఇపుడు ఏం చేస్తుంది అన్నదే చర్చగా ఉంది. నిజానికి తెలనగాణాలో చూసుకుంటే ప్రస్తుతం ఉన్న 119 సీట్లలోనే బీజేపీకి అభ్యర్థులు పూర్తిగా లేరు. దాన్ని 153 చేస్తే అధికార టీయారెస్ కి లాభం తప్ప బీజేపీకి ఎంతమాత్రం కాదు అలాగే ఏపీలో అసలే ఉనికి పోరాటాన్ని బీజేపీ చేస్తోంది. దాంతో మరిన్ని ఏళ్ళు ఈ డీ లిమిటేషన్ని వాయిదా వేయాలన్నదే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎత్తుగడ అని అంటున్నారు.కానీ ఈ కేసు ఇపుడు సుప్రీం కోర్టు ముందుకు వచ్చింది. పైగా జమ్మూ కాశ్మీర్ సహా ఈశాన్య రాష్ట్రాలలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణకు కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాశ్మీర్ లో అయితే డీ లిమిటేషన్ కమిటీ ఏర్పాటు అయింది. దాంతో కేంద్రం ఇపుడు ఏమి చెప్పి దీని నుంచి తప్పించుకుంటుంది అన్నదే చర్చకు వస్తోంది. కేంద్రం కనుక ఎస్ అంటే రెండు రాష్ట్రాలలో సీట్ల పెంపు ఈసారి జరిగే శాసనసభ ఎన్నికల కంటే ముందే జరిగిపోతుంది.

# సమిష్టి కృషితో బాల్య వివాహాలకు చెక్ పెడదాం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి- తులసి నగర్ లో గల జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలు , బాలల చట్టాలు, బాలల యొక్క సంక్షేమ పథకాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా బాలల సంరక్షణ అధికారి, అల్లు సత్యనారాయణ మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రజల సహకారంతో సమిష్టి కృషితో నిర్మూలిద్దామని అన్నారు. బాల బాలికలకు ప్రభుత్వం ఎన్నో చట్టాలను సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. బాలల న్యాయ చట్టం, లైంగిక నేరాలు నుండి రక్షణ చట్టం, విద్య హక్కు చట్టం, బాల కార్మిక నిషేధ చట్టం మొదలైన చట్టాలను అమలు చేస్తుంది అని తెలియజేశారు. అమ్మ ఒడి జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, కిషోర వికాసం , బేటి బచావో బేటి పడావో వంటి కార్యక్రమములు అమలు జరుగుతున్నాయి. ముఖ్యంగా బాల్య వివాహాలను తగ్గించుటకు కస్తూరిబాయి బాలిక విద్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగింది. బాలికలు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత ఆశయాలను పెంపొందించుకోవాలని కోరారు. ఆడపిల్లను ముఖ్యంగా గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ గురించి తెలుసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ విభాగము జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ అనకాపల్లి నుంచి సిహెచ్ సత్యనారాయణ కౌన్సిలర్ జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ పీవి హిమబిందు, అంగనవాడి టీచర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 16 న సాయంత్రం 5:30 లకు ప్రసారం కానున్న ‘ జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2022 ‘

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రోజురోజుకి అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తున్న ‘ జీ తెలుగు ‘ ఈ జర్నీలో తమతో పాటు నడిచిన నటులని , డైరెక్టర్లని , రచయితలని , ప్రొడ్యూసర్లని , ఇతర జీ కుటుంబ సభ్యులని ప్రోత్సయించడంలో ఎల్లప్పుడూ ముందుంటుంది . ‘ జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ ‘ ద్వారా ప్రతి సంవత్సరం అద్భుతమైన ప్రజాదరణ కనబరిచిన జీ కుటుంబ సభ్యులని గౌరవిస్తూ వస్తుంది . ఐతే , ఈసారి కుటుంబం అవార్డ్స్ మునుపెన్నడూ లేనంత గ్రాండ్ గా కాస్త ఎంటర్టైన్మెంట్ డోస్ పెంచుతూ నిర్వహింపబడింది . వందలాదిగా సినీ మరియు టీవీ ప్రముఖులు తరలివచ్చిన ఈ అవార్డ్స్ ఫంక్షన్ లో మీ అభిమాన నటులు అవార్డులు గెలుచుకున్నారో లేదో తెలియాలంటే అక్టోబర్ 16 న ( ఆదివారం ) సాయంత్రం 5:30 గంటల వరకు వేచిఉండాల్సిందే ! శ్రీముఖి , సుధీర్ మరియు ప్రదీప్ యాంకర్లుగా వ్యవహరించిన ఈ ఈవెంట్ ఉత్తమ కథానాయకుడు , ఉత్తమ భార్య , ఉత్తమ కుటుంబం , ఉత్తమ భర్త వంటి మరెన్నో కేటగిరీల్లో అవార్డ్స్ ను అందజేయనుంది . హీరోయిన్లు అంజలి , లక్ష్మి రాయ్ , జీ అత్తాకోడళ్లు , మరియు సీరియల్ హీరోహీరోయిన్లు చేసిన అద్భుతమైన డాన్స్ ప్రదర్శనలు , జీ సరిగమప గాయకుల మైమరిపించే పెర్ఫార్మన్స్ , మరియు డాన్స్ ఇండియా ఇండియా తెలుగు కంటెస్టెంట్స్ యొక్క ఎనర్జిటిక్ స్టెప్స్ ఆకట్టుకోనున్నాయి . అవార్డ్స్ అందుకున్న అనంతరం పలువురు నటీనటులు చేసిన భావోద్వేగభరిత ప్రసంగాలు ప్రేక్షకుల

శుక్రవారం 14-10-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వీయుజ మాసం

పంచాంగం

**తిథి : పంచమి తె. 04.53**
**నక్షత్రం : రోహిణి రా. 08.49**
**వర్జ్యం : మ. 12.08 ల 01.52**



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం విశాఖ నగరంలో ఉన్నారు.
సెల్ : 9440537607


## మండుతోంది కదా అని నులుముకుంటే చేతిలోకి ఊడిపడిన కన్ను



ఓ గిరిజన గ్రామానికి (Tribal village) చెందిన ఓ వృద్ధుడికి ఏడాది క్రితం కంటి ఆపరేషన్ (Eye operation) చేశారు. కొన్నాళ్లు బాగానే ఉన్నా తర్వాత సమస్య దురద మొదలైంది. దీంతో వైద్యులను సంప్రదించాడు. అయినా ఫలితం లేదు. దీంతో మరో ఆస్పత్రికి వెళ్లాడు. ఇలా చాలా ఆస్పత్రులకు వెళ్లినా సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. రోజురోజుకూ దురద ఎక్కువ అవడంతో పాటూ మండుతుండడంతో గట్టిగా నులుముకున్నాడు. దీంతో ఒక్కసారిగా అతడి కన్ను ఊడిపడింది. వామ్మో! ఇదేంటీ అని భయపడి ఆస్పత్రికి పరుగులు తీశాడు. అక్కడ వైద్యులు చెప్పింది విని చివరకు అంతా షాక్ అయ్యారు. ఇంతకీ అసలు ఏం జరిగిందంటే..

జార్ఖండ్ (Jharkhand) రాష్ట్రం జంషెడ్‌పూర్‌కు 60 కిలోమీటర్ల దూరంలోని అడవుల మధ్య ఉన్న గిరిజన గ్రామంలో 15 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. గ్రామానికి చెందిన గంగాధర్ సింగ్ అనే వృద్ధుడు కొన్ని రోజులుగా కంటి సమస్యతో బాధపడుతున్నాడు. కళ్లలో నీళ్లు వస్తుండడంతో పాటూ సక్రమంగా కనిపించకపోవడంతో ఇబ్బంది పడేవాడు. ఈ క్రమంలో ఇటీవల ఆ గ్రామానికి ఓ మహిళ వచ్చింది. వృద్ధుడు ఆమెకు తన సమస్యను వివరించాడు. వృద్ధుడితో పాటూ మరికొందరు రోగులను ఎన్‌జీవోల సహకారంతో 2021 నవంబర్‌లో జంషెడ్‌పూర్‌లోని ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించారు. తర్వాత రెండో రోజు అందరినీ ఇంటికి పంపించారు. అయితే కొన్ని రోజుల తర్వాత సదరు వృద్ధుడికి కంటి దురద, మంట మొదలైంది. దీంతో మళ్లీ ఆస్పత్రికి వెళ్లాడు. అక్కడ చికిత్స తీసుకున్నా ఫలితం లేదు.

ఈ క్రమంలో చాలా అస్పత్రులకు వెళ్లినా ఫలితం లేదు. రోజు రోజుకూ దురద ఎక్కువ అవడంతో రుద్దడం మొదలెట్టాడు. ఈ క్రమంలో ఇటీవల ఓ రోజు గట్టిగా రుద్దుకుని, కంటిలో నీళ్లు పోసుకున్నాడు. దీంతో కన్ను ఊడి చేతిలోకి వచ్చింది. దీంతో ఒక్కసారిగా వృద్ధుడు షాక్ అయ్యాడు. లబోదిబోమంటూ ఆస్పత్రికి వెళ్లాడు. పరీక్షించిన వైద్యులు.. అది గాజు కన్ను అని తేల్చారు. దీంతో ఆస్పత్రి సిబ్బందితో పాటూ వృద్ధుడి బంధువులంతా షాక్ అయ్యారు. ఈ విషయం ఉన్నతాధికారుల వరకూ వెళ్లడంతో విచారణకు ఆదేశించారు. వృద్ధుడికి ఆపరేషన్ చేసిన సర్జన్ ఆధ్వర్యంలో దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. విచారణ అనంతరం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వైద్య పరీక్షల కోసం అస్పత్రికి వెళ్తే.. ఉన్న కంటినే తీసేసిన ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

## తెదేపా విజయం ఖాయం : కాకినాడ మాజీ మేయర్ పావని



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మాజీ మేయర్, కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమలకుమార్ ఆధ్వర్యంలో గురువారం బాదుడే బాదుడు కార్యక్రమం చేపట్టారు. 27వ డివిజన్ లో ఇంటి ఇంటికి వెళ్లి ప్రభుత్వ విధానాల పై డివిజన్ ప్రజలకు కరపత్రం పంపణీ చేస్తూ డివిజన్ సమస్యలు తెలుసుకొన్న పావని మాట్లాడుతూ ప్రజలను వైసీపీ ప్రభుత్వ పనితీరును గురించి అడిగితే కుడి చేతితో 10 రూపాయలు ఇచ్చి ఎడమ చేతితో 100 రూపాయలు లాకుంటున్నారని ప్రజలు వాపోతున్నారని ఆమే తెలియజేసారు రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడి ని ముఖ్యమంత్రి ని చేసుకోపోతే వైసీపీ ప్రభుత్వం చేస్తున్న లక్షలాది కోట్ల అప్పులు భారం ప్రజల పై పడే పరిస్థితి ఉంటుందని ప్రజలు భయానికి గురి అవుతున్నాయని జగన్ రెడ్డి తుగ్లక్ పాలన తో సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, రాబోయే రోజుల్లో తెలుగుదేశం అధికారంలోకి రావటం, మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయంమని, వైసీపీ ప్రభుత్వకి పతనం తప్పదని సుంకర పావని హైచరించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 14-10-2022


## అర్ధరాత్రి మెలకువ

చాలామందికి పడుకున్న తరవాత అర్ధరాత్రి లేదా తెల్లవారు జామున నే మెలకువ వస్తుంది.. ముఖ్యంగా 45 ఏళ్ళపై బడిన వారిలో ఎక్కువగా ఉంటాది,. గుండెపోటు, పక్షవాతం లాంటివి తెల్లవారు జామున ఎక్కువగా వస్తాయి,, కొందరు నిద్రలోనే చనిపోతారు..

ఈ సమస్య గురించి మనం కొంచెం వివరంగా తెలుసుకుందామా!

1. మొదట సాధారణ కారణం.. రాత్రి ఆహారం చాలా లైట్ గా తీసుకోవడం,. కొందరు షుగర్ పేషెంట్ల కయితే మందులు, ఇన్సులిన్ తగినంత తీసుకున్నా అవి ఒక్కోసారి ఒక్కోలా ప్రవర్తించడం.. మీకు తెల్లవారు జామున మెలకువ వచ్చి గుండెదడ, చెమటలు, విపరీతమైన ఆకలి వుందా? వెంటనే ఆ సమయంలో ఒన్ టచ్ మిషన్ ద్వారా షుగర్ చూసుకోండి,, 70 లోపల పడిపోయింటే అది హైపో గ్లైసీమియా... వెంటనే కొంచెం కలకండ తినడమో, షుగర్ నీళ్ళు తీసుకోవడమో చేయండి.. ఏదైనా పండుతినండి.. షుగర్ 120 కన్నా ఎక్కువగా ఉందా... అది హైపోగ్లైసీమియా కాదు.. వేరొకటేమో చూద్దాం... కొందరికి షుగర్ కంట్రోలు లో లేకపోతే హైపర్ గ్లైసీమియా ఎక్కువగా తరచూ మూత్రం వచ్చి మెలకువ వస్తాది... ఎక్కువగా తిన్నా సమస్యే.. తక్కువగా తిన్నా సమస్యే,,,

2. తెల్లవారుజామునసే మెలకువ వచ్చింది.. ఆకలి, కడుపుమంట, తేపులు, గుండెదడ వుందా? అది హైపర్ అసిడిటీ, గ్యాస్ట్రబుల్, అల్సరు లాంటి సమస్య వుండచ్చు... ఓ పాన్ టాపు టాబ్లెట్ వేసుకుని పడుకోండి,. గ్యాస్ట్రోఎంటిరాలజీ వైద్యనిపుణులు వారిని సంప్రదిస్తే ఎండోస్కోపు చేస్తారు.... సమస్య సులువుగా తెలిసిపోతుంది,, పరిష్కారం సులభమే...

3. అలా కాకుండా మెలకువ వచ్చి ఆయాసం, గుండెదడ వుండి బెడ్ మీదనుండి లేచి బయటకు నడిచి గాలి తీసుకొని అలా తిరిగితే కొంచెం సేపుటికి... తగ్గిపోతుంది,. మరలా మరసటిరోజు వస్తోందా,,, దీనిని పారాక్జిసమల్ నాక్టర్నల్ డిస్నియా..అంటే తరచూవచ్చే రాత్రిపూట ఆయాసం అంటారు... ఇది డేంజర్... హార్ట్ ఫెయిల్యూరు ముందు దశ..ఈ సమయంలో కనిపెట్టడం జరగకపోతే రెస్టింగ్ డిస్నియా..ఆర్థోప్నియా అంటే ఆయాసం తగ్గే వరకు కూర్చునే ఉండాలి. అలా ఆయాసం తగ్గే పరిస్థితిలో కెళ్ళి హార్ట్ ఫెయిల్యూర్ అవుతుంది. గుండె జబ్బుల వైద్యుల దగ్గరకెళితే ఈసీజీ, ఎకో తీసి కారణాలను విశ్లేషించి మందులు, తరుణోపాయం చెబుతారు.. కొందరికి ఆయాసము వలన నిద్రచెడి దయ్యాల ఫిక్షన్ కలలు వస్తాయి,, ఆయాసం తో మేల్కొంటారు,, దయ్యం కాదు ఆరోగ్య సమస్య మొదలవుతోంది అని మన శరీరం మన కిచ్చే వార్నింగ్ సిగ్నల్...

4. కొందరికి ఒంటికి,,మూత్రం పోసుకోవలసి రావడం వలన మెలకువ వస్తుంది. వీరు సాధారణంగా పడుకునే ముందు నీరు తాగకుండా భయపడి మూత్రవిసర్జన చేసి పడుకుంటారు,, అయినా 4-5 గంటల తరువాత మెలకువ వస్తుంది. భయపడి నీరు తాగరు,, అదే తప్పు.. కొంపముంచుతుంది. మన రక్తంలో 45% రక్తకణాలు, అంటే ఎర్రరక్తకణాలు, తెల్ల రక్తకణాలు,ప్లేట్లెట్సు,ఉంటాయి,, మిగతాదంతా 55% ద్రవం దీనినే ప్లాస్మా అంటాము,. మెజారిటీ నీరే వుంటాది,, కొంచెం ప్రోటీన్లు, ఫాట్సు,అమైనో అమ్లాలు, క్లాటింగ్ ఫాక్టరులు వుంటాయి...

మనం పగలు తిరిగే టపుడు రక్తం గుండెనుండి ఆర్టరీల ద్వారా వెళ్ళి వీన్సు ద్వారా గుండెకు రావాలి. శరీరం పైనుంచి రావడం సులభం.. కింద కాళ్ళనుంచి వెళ్ళాలంటే గ్రావిటీకి ఆపోజిట్ గా వెళ్ళాల..దీనికి వీన్సులోని వాల్వ్సు, కాఫ్ పంపు లేదా రెండవ గుండె అన బడే పిక్క కండరాలు సహాయం చేస్తాయి.. అలా చేయాలంటే నడవాలి.

కాని కంప్యూటర్ లు పని చేసుకుంటూ నడవకపోవడం, ఎక్కువగా నిలబడి వుండడం వెయిటర్ లు, పెట్రోలుపంపులలో పనివారు, లేదా వీనస్ టోను తక్కువ వలన వీన్సులో ప్రెజర్ పెరిగి కొంచం రక్తంలోని నీరు కాళ్ళలో మెడమల దగ్గర బయటకు వచ్చి కాళ్ళు వాస్తాయి,,, మనం ఎక్కువగా ప్రయాణం చేసినపుడు చూసింటాము,,, దీనినే ఎడీమా అంటారు,, అందుకే గంటకోసారి లేచి నడవాలి. ఓ గంట మధ్యాహ్నం రెస్టు తీసుకోవాలి. లాంగ్ జర్నీ విమానప్రయాణాలు అంటే అమెరికా ప్రయాణాలలో ఊరికే కూలబడక లేచి నడవమంటారు.. దూరప్రయాణం చేసేవారు ఓ క్లోపిటాబ్ A టాబ్లెట్ వారం రోజుల ముందునుండి వాడడము మంచిది.

సరే ఈ కాళ్ళలో చేరిన నీరు రాత్రి పడుకోగానే గ్రావిటీ ప్రెజర్ లేకపోవడం వలన మరలా రక్తనాళాలలోకి వచ్చి చేరుతుంది. అలా చేరగానే రక్తం పరిమాణం ఓ అరలీటర్ పెరుగుతుంది. మామూలుగా గుండె, కిడ్నీలు బాగా వుంటే ఇదేం పెద్ద సమస్య కాదు,,, దానిని అవి బయటకు విసర్జిస్తాయి,, అందువలన మూత్రం తయారయి మెలకువ వస్తాది,,, ఇక్కడ నీరు తాగడం వలన మూత్రం రాలేదు... శరీరంలోని కాళ్ళలో చేరినది మరలా పీల్చుకోవడం సమస్య.. కావున నీరు చేరకుండా..మధ్యలో నడవాలి మధ్యాహ్నం 4-6 గంటల సమయంలో రెస్టు తీసుకోవాలి.

ఒక వేళ గుండె లో సమస్య వుంటే ఫెయిల్యూర్ అయే ముందు దశలో ఉంటే ,,, ఈ కాళ్ళనుంచి వచ్చి చేరే నీరు సమస్య అవుతుంది. పండుకున్నపుడు గుండె వేగం తక్కువగా బేస్ లైన్లో ఉంటుంది. ఈ పెరిగిన అరలీటరు రక్తంలో చేరిన నీరు వలన పంపింగ్ సమస్య వస్తుంది. ఈ నీరు ఊపిరితిత్తులు లో చేరి ఆయాసం వస్తుంది. మరలా మనం లేచి తిరగగానే గుండె వేగం పెరిగి ఆ నీరును కిడ్నీలకు పంపు చేయడం వలన ఊపిరితిత్తులు లో చేరిన నీరు తగ్గి ఆయాసం తగ్గుతుంది.

## సీపీఐ 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అక్టోబర్ 14 నుండి 18 వరకు విజయవాడలో జరుగు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 24వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక 4రోడ్ల జంక్షన్‌లో కరపత్రాలు పంచుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు .ఈ సంద ర్భంగా సిపిఐ జోన్ కార్యదర్శి వై. ఎన్. భద్రం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పుకొడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 14 నుండి18 వరకు విజయవాడలో జరుగుతున్న సిపిఐ 24వ జాతీయ మహాసభల్లో రాజకీయ భవి ష్యత్తు, ప్రత్యామ్నాయ కార్యచరణ రూ పొందించుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ముందుకు పోవడానికి ఈ మహాసభలు దోహదపడతా యన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు అవుతున్నప్పటికి అభివృద్ధి శూన్యం అన్నారు. పెట్రోల్,డీజిల్,గ్యాస్, వంట నూనెలు తదితర నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలను తీవ్ర ఇబ్బం దులకు గురి చేస్తున్నారన్నారు. సంవత్స రానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన నరేంద్ర మోడీ ఉద్యోగాలు ఇవ్వకపోవడమే కాకుండా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు,కార్పొరేట్ కంపేనీలు ప్రైవేట్ పరం చేస్తూ అంబానీ, ఆదానిలకు దేశ సంపదను ధారాధత్తం చేసి నిరుద్యోగులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ తాకాశి వెంకటేశ్వరరావు, జోన్ సహాయ కార్యదర్శి కోన. లక్ష్మణ, కోరిబిల్లి. శంకర్ రావు, నాయుడు. మల్లికార్జున రావు ముక్కాల సత్యనారాయణ, ఏఐటీ యూసీ నాయకులు బోయిన. గోవింద్, వాయిబోయిన. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నికుమారి లక్ష్మి విజయం కోసం తెదేపా నేతల ప్రచారం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయు డు ఆదేశాలు మేరకు రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు సూచనలు మేరకు భీమిలి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రాజు బాబు ఆధ్వర్యంలో భీమిలి నియోజక వర్గ సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ రాజుబాబు మాట్లాడుతు ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల కార్యచరణ, మరియు ఓటర్ లీస్ట్ వెర్ఫికేషన్ మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అయినటువంటి గాడు చిన్ని కుమారి లక్ష్మిని బలపరుస్తూ నియోజ కవర్గ నాయకులు అందరితో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల్లో నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగుదేశం గెలుచుకోవాలంటే పట్టబ ద్రులందరితో ఓట్లు చేర్పించి ఓటు వేయించాలని ప్రభుత్వం చేస్తున్న టువంటి అన్యాయాన్ని నిరుద్యోగులకు తెలియజేసి ప్రభుత్వంపై వ్యతిరేకతను తెలియజేసేలా అమూల్యమైన ఓటును తెలుగుదేశంపై వేయించి భారీ మెజార్టీతో అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని మీ అందరి సహాయ సహకారాలు ఆమెకు అందించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయినటువంటి చిన్ని కుమారి లక్ష్మిని గెలిపించమని కోరిన భీమిలి నియో జకవర్గం ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు.

అలాగే ఓటర్ లీస్ట్ వెర్ఫికేషన్ మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు , భీమిలి మండలం అధ్యక్షులు డి.ఎ.ఎస్.రాజు, పద్మనాభం మండలం అధ్యక్షులు కోరాడ రమణ, ఆనందపురం మండల అధ్యక్షులు బొద్దపు శ్రీనువాస్, భీమిలి మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు సరగడ అప్పారావు, పద్మనాభం మండలం మాజీ జడ్పీటీసీ సభ్యులు కసిరెడ్డి దామోదర్, ఆనందపురం జడ్పీటీసీ అభ్యర్థి తాట్రాజు అప్పలరాజు, 1,2,4,6 డివిజన్ అధ్యక్షులు సూరిబాబు,బడిగింటి నీలకంఠం, పాసి నరసింగరావు, దాసరి శ్రీను,రాష్ట్ర బి.సి సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి అనందబాబు, 7వ వార్డు ప్రధాన కార్యదర్శి కానూరు అచ్యుతరావు,రాష్ట్ర బి.సి సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షులు గోడి అరుణ ,భీమిలి నియోజకవర్గ అధ్యక్షురాలు బోయి రమాదేవి,బోయి శ్రీను సీనియర్ నాయకులు,విశాఖ పార్లమెంటు కార్యదర్శి సోడిపిల్లి నారాయణరావు,4వ వార్డు ప్రధాన కార్యదర్శి చీపిల్లి శ్రీను,భీమిలి నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు మరుపిళ్ళ రాజేంద్రప్రసాద్, 5వ వార్డు వైస్ ప్రెసిడెంట్ ఇయ్యపు నాయుడు, మరియు మండల పంచాయతీ తెలుగుదేశం సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గంలో జరుగు తున్నటువంటి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పైన ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ పైన రివ్యూ నిర్వహించడం జరిగింది.

## రక్తదానం మహా భాగ్యం-ప్రాణాలకు రక్ష




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఆపత్ సమయంలో అండగా నిలిచి ప్రాణాల రక్షణకు ఉపయోగపడే రక్తాన్ని దానం చేయడం మహా భాగ్యమని సబ్ కలెక్టర్, ఐటిడిఎ ఇంచార్జ్ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ పేర్కొన్నారు. స్థానిక కాఫీ హౌస్ లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిభిరాన్ని ప్రారంభించిన ఇంచార్జ్ పిఒ మాట్లాడుతూ, 17 సంవత్సరాలు నిండిన ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్త దానం చేయవచ్చని, దానం చేసిన రక్తం కొద్ది రోజులలోనే తిరిగి చేరుతుందని, దానం చేసిన రక్తం అత్యవసర సమయంలో వేరొకరికి ఉపయోగపడి ప్రాణాలు కాపాడుతుందని వివరించారు. రక్త దానంతో ప్రాణదానం చేయటం అదృష్టంగా భావించాలని సూచించారు. అదేవిధంగా రక్తం దానం చేయటం వల్ల హానికరమైన ఇనుము నిల్వలను తగ్గించుకోవచ్చని, గుండెపోటు వచ్చే ప్రమాదం, క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని, కాలేయం ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు మూడు నుండి ఆరు నెలల దాటినా తరువాత తిరిగి రక్తదానం చేయవచ్చని తెలిపారు. సేకరించిన రక్తం విశాఖపట్నం కెజిహెచ్ లో స్క్రీనింగ్ చేయించి పాడేరులో నిల్వ వుంచటం జరుగుతుందని, అవసరమైన వారికీ అందించటం జరుగుతుందని ఇంచార్జ్ పిఒ తెలిపారు. బుధ వారం జరిగిన రక్తదాన శిభిరంలో 20 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు పాడేరు జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా. కృష్ణా రావు తెలిపారు.

ఈ రక్తదాన శిబిరంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఎస్. గంగ రాజు, కార్యదర్శి ఈశ్వర రావు, కోశాధికారి టి.అప్పలరాజు, కో-ఆర్డినేటర్ కోటేశ్వర రావు, సభ్యులు సూర్యారావు, లోహితాస్, ఆసుపత్రి పర్యవేక్షకులు కృష్ణా రావు, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని వికేంద్రీకరణకు మద్దతుగా పోస్టర్ ఆవిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వికేంద్రీకరణకు మద్దతుగా హోటల్ మేఘాలయలో జాయింట్ యాక్షన్ కమిటి ( జె. ఏ. సి) ఆధ్వర్యంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు గుడివాడ అమర్నాథ్ ,నగర మేయర్ హరివెంకట కుమారి ,మాజీ మంత్రి వర్యులు,జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు , జె. ఏ. సి. చైర్మన్ లజపతి రాయ్,వైస్ చైర్మన్ దేముడుబాబు మాస్టారు,మేధావులు,వివిధ రంగాల ప్రముఖులు,ప్రజా సంఘాలు, పెద్దలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,మాజీ ఎమ్మెల్యేలు,సమన్వయకర్తలు, జె. ఏ. సి. సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులుతో కలిసి పాల్గొన్న వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని రేవతికి కాలేజీ ఫీజు చెల్లించిన ప్రముఖ వ్యాపారవేత్త ఎంవీఆర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి నియోజకవర్గం కసింకోట మండలం ఏఎస్ పేట గ్రామానికి చెందిన ఎస్ వీరయ్య శెట్టి కూతురు ఎస్ రేవతి దుర్గ మహాలక్ష్మి బిటెక్ ఆంధ్ర యూనివర్సిటీలో సీటు వచ్చినా ఆర్థిక సోమత లేక ఇబ్బంది పడుతున్నారు. అనేక సేవా, ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల గార్మెంట్స్ అండ్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావును కలిసి తమ పరిస్థితిని వెలిబుచ్చారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు ఆపన్న హస్తము అందిస్తున్న వెంకటేశ్వరరావు ఆమె చదువు నిమిత్తం ఆర్థికసాయాన్ని అందిస్తాన్ని హామీ ఇచ్చారు. ఈ మేరకు స్థానిక నర్సింగరావుపేట ఎం.వి.ఆర్ కార్యాలయంలో ఎం.వి.ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు ముత్యాల సతీష్ చేతుల మీదుగా చదువుకోడానికి ఎస్ రేవతి దుర్గ మహాలక్ష్మి కి ఆర్థిక వనరులు సమకూర్చారు.

వీరయ్య శెట్టి మాట్లాడుతూ ఇలాంటిమహోన్నత వ్యక్తి ఆర్థిక సాయం అందించడంతో మా అమ్మాయి చదువుకునే అర్హత వచ్చిందని ఆర్థిక వనరులు సమకూర్చిన ముత్యాల వెంకటేశ్వరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## 18న విజయవాడలో మెగా జాబ్ మేళా

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు విజయవాడలోని ఎస్ ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఈ నెల 18 మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారని స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల ఒక ప్రకటనలో తెలిపారు. పేరుందిన 10 కంపెనీలలో నియామకాల కోసం లాజిస్టిక్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ అండ్ లాజిస్టిక్ ఎల్ ఎస్ సి వారి ఆధ్వర్యంలో డిగ్రీ పూర్తయిన విద్యార్థుల కోసం ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. 2020 -21 మరియు 2021-22 విద్యా సంవత్సరాల లో డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమ రెసుమె మరియు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు, జెరాక్స్ కా, ఆధార్ కార్డు, ఫోటోలతో హాజరు కావచ్చు అని తెలిపారు ఎంపికైన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు ఆసక్తి కళా విద్యార్థులు క్రింద ఇచ్చిన గూగుల్ ఫామ్ లో తమ పేరును ముందుగానే రిజిస్టర్ ,చేసుకొనవచ్చును. మరిన్ని వివరములకు 8247032869 నెంబర్లు సంప్రదించాలని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

## డబ్ల్యుడీ బ్లూ ఎస్ఎన్570, పీసీ అప్‌గ్రేడర్‌ల కోసం ఎన్వీఎంఈ ఎస్ఎస్డీ ఒక గొప్ప బడ్జెట్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వేగవంతమైన డిజిటల్ యుగంలో పీసీ పనితీరును అప్‌గ్రేడ్ చేయడానికి, పెంచడానికి చూస్తున్నామని వెస్ట్రన్ డిజిటల్ ప్రతినిధి తెలిపారు. వెస్ట్రన్ డిజిటల్ డబ్ల్యుడీ బ్లూ ఎస్ఎన్570 అనేది అప్‌గ్రేడ్ కోసం చూస్తే ఈ కిందవి పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. డబ్ల్యుడీ బ్లూ ఎస్ఎన్570 స్లిమ్ ఎం.2 2280 ఫారమ్ ఫ్యాక్టర్‌లో అందుబాటులో ఉందన్నారు. ఇందులో 250జీబీ, 500జీబీ, 1టీబీ, 2టీబీ ఉన్నాయన్నారు. ఐదేళ్ల వారంటీతో కలదన్నారు. అమెజాన్ ప్రకారం 250జీబీ ధర రూ. 2,720తో మొదలవుతుందన్నారు. 2టీబీకి రూ. 20,999 వరకు ఉంటుందన్నారు. 1టీబీ వెర్షన్ కోసం కంపెనీ గరిష్టంగా 3500MBps రీడ్ స్పీడ్, 3000MBps రైట్ స్పీడ్‌ను అందిస్తుందన్నారు. ఇది బ్రాండ్ అత్యుత్తమ SATA SSDల కంటే మీ సిస్టమ్‌ను 5X వరకు వేగంగా అమలు చేయడంలో సహాయపడుతుందని తెలిపారు.

వెస్ట్రన్ డిజిటల్ బ్లూ ఎస్ఎన్570 1టీబీ యూనిట్ కోసం 600TBW ఓర్పు రేటింగ్‌ను కలిగి ఉందన్నారు. వెస్ట్రన్ డిజిటల్ ఎస్ఎస్డీ డాష్‌బోర్డ్‌ను కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఇది మీ డ్రైవ్ ఆరోగ్యం, అందుబాటులో ఉన్న స్థలం, ఉష్ణోగ్రత మరిన్నింటిని పర్యవేక్షించడంలో సహాయపడుతుందన్నారు. అదనంగా వెస్ట్రన్ డిజిటల్ సాఫ్ట్‌వేర్ కోసం చేర్చబడిన Acronis® True Image™తో పాటు సృజనాత్మక యాప్‌లు, సేవలు ఇతర వ్యక్తిగత ఫైల్‌లకు యాక్సెస్‌ను అందించే %ూాఎశీఎవ జతీవఖఱఅవ జశ్రీశీబ%కి కంపెనీ ఒక నెల సభ్యత్వాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. వెస్ట్రన్ డిజిటల్ డాష్‌బోర్డ్ యాప్ డ్రైవ్‌లో అందుబాటులో ఉన్న స్థలం, కాలక్రమేణా ఆపరేటింగ్ ఉష్ణోగ్రత మిగిలిన జీవితంపై వివరణాత్మక గణాంకాలను చూపుతుందన్నారు.

వెస్ట్రన్ డిజిటల్ బ్లూ ఎస్ఎన్570 బాగా పని చేస్తుందన్నారు. ప్రతి గిగాబైట్ సామర్థ్యానికి సరసమైన ధరను అందిస్తుందన్నారు. ఇది అత్యంత ప్రజాదరణ పొందిన వెస్ట్రన్ డిజిటల్ బ్లూ ఎస్ఎన్550కి తగిన వారసుడు అన్నారు.

# రోజూ ఉదయం ఈ జ్యూస్ తాగితే.. హైబీపీ తగ్గుతుంది..!



హైపర్‌టెన్షన్‌ను సైలెంట్ కిల్లర్ అని కూడా అంటారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మరణాలకు హై బీపీ కారణమవుతోందని అధ్యయనాలు చెబుతున్నాయి. బిజీబిజీ లైఫ్‌స్టైల్, ఒత్తిడి, చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాల వల్ల హైపర్‌టెన్షన్ సమస్య ఈ రోజుల్లో ఎక్కువైంది. చాలా సందర్భాలలో, హైపర్‌టెన్షన్ పేషెంట్స్ ఈ సమస్యను లైట్‌గా తీసుకుని సరైన చికిత్స తీసుకోరు. హైబీపీని కంట్రోల్‌లో ఉంచుకోకపోతే హార్ట్ ఎటాక్, పెరిఫెరల్ వాస్కులర్ డిసీజ్, కిడ్నీ వ్యాధి, గర్భధారణ సమయంలో సమస్యలు, కంటి చూపు కోల్పోవడం, స్ట్రోక్, వాస్కులర్ డిమెన్షియా వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. 80/120 %ఎఎంఎస్త్ర% ఉంటే.. హైపర్‌టెన్షన్ నార్మల్‌గా ఉన్నట్లు. జీవనశైలి మార్పులు చేసుకుని, మంచి డైట్ ఫాలో అయితే.. హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రముఖ డైటీషియన్ శ్వేతా షా హై బీపీని కంట్రోల్ చేసే ఎఫెక్టివ్ హెూం రెమెడీని చెప్పారు. ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో బీట్‌రూట్ రసం తాగితే హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుందని శ్వేతా షా సూచించారు.

రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగితే.. సిస్టోలిక్ బ్లడ్ ప్రెజర్ యావరేజ్‌గా 4 నుంచి 5 పాయింట్లు తగ్గుతుంది. 2012లో అధ్యయనాన్ని గుర్తు చేస్తూ.. శ్వేతా షా ఈ ఎఫెక్టివ్ రెమిడీ మనతో పంచుకున్నారు. బీట్‌రూట్‌లో నేచ్యురల్‌గా . నైట్రేట్స్ ఉంటాయి. ఇవి శరీరంలోకి వెళ్లి నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. నైట్రిక్ ఆక్సైడ్ సహాయంతో.. రక్తాన్ని మోసే సిరలు రిలాక్స్ అవుతాయి. దీంతో హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది.

**ఎప్పుడు తాగాలి..?**

బీట్ రూట్ జ్యూస్‌ను ఎప్పుడైనా తాగొచ్చు. కానీ, ఉదయం ఖాళీ కడుపుతో, బ్రేక్‌ఫాస్ట్‌కు ఒక గంట ముందు బీట్ రూట్ జ్యూస్ తాగితే మంచి రిజల్ట్ పొందవచ్చు. బీట్ రూట్ జ్యూస్ తాగితే.. హైపర్‌టెన్షన్ కంట్రోల్ అవడంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. హెల్త్‌లైన్ ప్రకారం, బీట్ రూట్ జ్యూస్ తాగితే.. స్టామినా పెరుగుతుంది. డిమెన్షియా, అధిక బరువు, కొలెస్ట్రాల్, లివర్ సమస్యలు దూరం అవుతాయి.

# ఈ నూనె వాసన చూస్తే.. మెనోపాజ్ సమస్యలకు చెక్ పడుతుంది..!



మెనోపాజ్.. చాలా సంవత్సరాల పాటు క్రమం తప్పకుండా వచ్చిన నెలసరి ఆగిపోయే టైమ్. వరుసగా 12 నెలలు అంటే ఒక సంవత్సరం పాటు పీరియడ్స్ రాని స్త్రీలను మెనోపాజ్‌కు చేరుకున్నట్లు పరిగణిస్తారు. స్త్రీ పునరుత్పత్తి వయసు అయిపోయిందనడానికి ఇది సూచన. మెనోపాజ్ సాధారణంగా 47 నుంచి 53 సంవత్సరాల లోపు ఈ ప్రక్రియ జరుగుతుంది. మెనోపాజ్ యావరేజ్ వయసు 51 సంవత్సరాలు. మెనోపాజ్‌కి 5-7 సంవత్సరాలకు ముందు నుంచే మహిళల శరీరంలో కొన్ని మార్పుల వస్తూ ఉంటాయి. హార్మోన్ల స్థాయి కూడా నెమ్మదిగానే తగ్గుతుంది. ఆ సమయంలో పిట్యూటరీ గ్లాండ్ నుంచి గొనడోట్రోపిన్ లాంటి హార్మోన్ల విడుదల ఎక్కువై శారీరకంగా మార్పులు జరుగుతాయి. అండాశయాల నుంచి హార్మోన్ల విడుదల ఆగిపోవడం, ముఖ్యంగా ఈస్ట్రోజెన్ స్థాయి తగ్గడం వల్ల కొన్ని సమస్యలు కనిపిస్తూ ఉంటాయి. ఈ సమయంలో హార్మోన్లలో వచ్చే తేడాల కారణంగా శారీరక మార్పులు, మానసిక ఒత్తిడి, మూడ్ స్వింగ్స్, ఇతర సమస్యల వల్ల అలసట, నీరసం.. వంటివి తలెత్తుతాయి. ఈ సమయంలో శరీరం నుంచి వేడి ఆవిర్లు, రాత్రి సమయాల్లో చెమటపట్టి నిద్రకు దూరంకావడం వంటి సమస్యలూ ఇబ్బంది పెడుతూ ఉంటాయి. ఈ లక్షణాలు వారి రోజూ వారీ పనితీరును ప్రభావతం చేస్తాయి.

మెనోపాజ్ లక్షణాల నుంచి ఉపశమనం పొందడానికి అనేక మార్గాలు ఉన్నాయి. ఎసెన్షియల్ ఆయిల్స్ మెనోపాజ్ లక్షణాలను తగ్గించడానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నూనెలు హార్మోన్లను సమతుల్యం చేయడంలో, కార్టిసాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. అమెరికన్ ఆల్టర్నేటివ్ మెడిసిన్ నిపుణుడు డాక్టర్ జోసెఫ్ మెర్కోలా మెనోపాజ్ లక్షణాల నుంచి ఉపశమనం ఇచ్చే కొన్ని ఎసెన్షియల్ ఆయిల్స్‌ను మనతో పంచుకున్నారు. మెనోపాజ్ దశకు చేరుకున్న మహిళలు, ఈ ఎసెన్షియల్ ఆయిల్స్ వాసన చూస్తే మంచిదని అన్నారు.

క్లారీ సేజ్ ఆయిల్ PMS నొప్పిని, వేడి ఆవిర్లను తగ్గిస్తుంది. మానసిక ఒత్తిడి, మూడ్ స్వింగ్స్ కంట్రోల్ చేస్తుంది. క్లారీ సేజ్ ఆయిల్ వాసన చూస్తే హార్మోన్ల సమతుల్యతను మెరుగుపడుతుంది. మీరు మెనోపాజ్ లక్షణాలతో ఇబ్బంది పడుతుంటే.. మీరు స్నానం చేసే నీళ్లలో 2 లేదా 3 చుక్కలు క్లారీ సేజ్ ఆయిల్ వేసుకుని స్నానం చేస్తే మంచి రిజల్ట్ ఉంటాయి.

**జెరేనియం ఆయిల్..** జెరేనియం ఆయిల్.. హార్మోన్లను సమతుల్యం, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. ప్రీమెనోపాజ్ సమయంలో నెలసరి సక్రమంగా వచ్చేలా చేస్తుంది. మీకు ఒత్తిడి నుంచి వెంటనే రిలీఫ్ రావాలంటే.. మీ కర్చీఫ్‌లో రెండు చుక్కల జెరేనియం ఆయిల్ వేసుకుని పీల్చండి.

**లావెండర్ ఆయిల్..** మెనోపాజ్ సమయంలో సంభవించే హార్మోన్ల మార్పుల వల్ల నిద్ర సమస్యలు, డిప్రెషన్ ఎక్కువ అవుతాయి. లావెండర్ ఆయిల్ నిద్రను ప్రోత్సహిస్తుంది, మిమ్మల్ని రిలాక్స్ చేస్తుంది. లావెండర్ ఆయిల్ హార్మోన్లను సమతుల్యం చేయడానికి, ఇన్ఫ్లమేషన్ తగ్గించడానికి సహాయపడుతుంది. లావెండర్ ఆయిల్ వాసన పీలిస్తే.. మెనోపాజ్ వల్ల వచ్చే తలనొప్పి, గుండె దడ తగ్గుతాయి.

పైన్ ఆయిల్ ఎముకల నష్టాన్ని తగ్గించడానికి, ఆస్టియోపోరోసిస్ సమస్య నుంచి రక్షిస్తుంది. పైన్ బెరడు సారం ఆక్సిడేషన్ ఒత్తిడి, వేడి ఆవిర్లను తగ్గిస్తుంది.

**రోజ్ ఆయిల్..** ఈ నూనె గర్భాశయాన్ని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. రోజ్ ఆయిల్ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. వేడి ఆవిర్లను తగ్గిస్తుంది. ఈ నూనె హైపర్‌టెన్షన్‌ను తగ్గించడంలోనూ సహాయపడుతుంది. మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. రోజ్ ఆయిల్ వాసన చూస్తే.. మీకు ప్రశాంతంగా నిద్రపడుతుంది.

# జుట్టు రాలడం అసాధారణంగా మారుతుంది



జుట్టు రాలడం అనేది ప్రతి ఒక్కరికీ వస్తుంది. అయితే ఇది మామూలుగా మారకముందే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణ పరిస్థితుల్లో రోజుకు 50 నుంచి 100 వెంట్రుకలు రాలిపోతాయి. ఉదయం లేదా స్నానం చేసిన తర్వాత మీ దిండుపై కొంత వెంట్రుకలు కనిపించడం సాధారణం. మీరు కోల్పోయే జుట్టు మొత్తం దాని పొడవు మరియు మందంపై ఆధారపడి ఉంటుంది మరియు మీరు పడుకునే దిండు కూడా తరచుగా జుట్టు రాలడానికి దోహదం చేస్తుంది.

అయితే జుట్టు రాలడం సాధారణం కంటే ఎక్కువగా ఉంటే మాత్రం జాగ్రత్త పడాలి. ఇది మిమ్మల్ని ప్రమాదకరమైన పరిస్థితిలో ఉంచుతుంది. కాబట్టి చాలా జాగ్రత్తగా ఉండండి. జుట్టు ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలను కనుగొనడానికి ఏమి చూడాలో చూద్దాం. అంతేకాదు, మీ జుట్టు రాలడం విపరీతంగా ఉందో లేదో తెలుసుకోవడానికి మనం కొన్ని విషయాలు వెతకవచ్చు.

ఒకసారి చూడు మీరు సాధారణం కంటే ఎక్కువగా రాలిపోతుంటే చెప్పడానికి ఒక మార్గం ఏమిటంటే మీ జుట్టు పట్టుకుని మెల్లగా లాగడం. మీరు సరైన మొత్తంలో జుట్టును కోల్పోతే, 3 కంటే ఎక్కువ వెంట్రుకలు రాలవు. కానీ మీకు అసాధారణంగా జుట్టు రాలిపోతే జుట్టు రాలిపోయే సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది మీకు మరింత ప్రమాదాలను కలిగిస్తుంది. ఈ స్థితిలో, జుట్టును జాగ్రత్తగా చూసుకోవడం ద్వారా మాత్రమే జుట్టు రాలడాన్ని నివారించవచ్చు.

షవర్ తర్వాత జుట్టు మీరు స్నానం చేసిన తర్వాత బాత్రూంలో ఎంత జుట్టు పడి ఉందో మీరు చూడవచ్చు. తలస్నానం చేస్తే కొన్ని వెంట్రుకలు రాలిపోవడం సహజం. కానీ ఆ తర్వాత దువ్వెన మరికొన్ని కోల్పోవచ్చు. కానీ మీరు మీ బాత్రూమ్ ఫ్లోర్‌లో చాలా జుట్టును నిరంతరం గమనిస్తే, అది అధిక జుట్టు రాలడానికి సంకేతం కావచ్చు. ఈ విషయాలను పెద్దగా పట్టించుకోకపోవడం ముఖ్యం. ఎందుకంటే మీలో ఎక్కువ సమస్యలు మరియు ఒత్తిడి ఉన్నాయన్నది నిజం.

మీకు అధిక జుట్టు రాలుతుందో లేదో తెలుసుకోవడానికి మరొక మార్గం ఏమిటంటే, మీ జుట్టును 60 సెకన్ల పాటు బ్రష్ చేయండి మరియు రాలిపోయే వెంట్రుకల సంఖ్యను లెక్కించండి. దాదాపు 10 వెంట్రుకలు రాలడం సాధారణం, మరియు మీకు ఎన్ని వెంట్రుకలు వచ్చినా, మీరు అధిక జుట్టు రాలడం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇది తరచుగా మరిన్ని సవాళ్లను సృష్టిస్తుంది.

పోనీటైల్ మీరు మీ జుట్టును కట్టుకునే విధానం కూడా మీ జుట్టు ఆరోగ్యాన్ని తెలియజేస్తుంది. జుట్టు పల్చబడటం అనేది మీరు డాక్టర్‌ని సంప్రదించవలసిన సంకేతాలలో ఒకటి. గణనీయమైన వ్యత్యాసం ఉన్నంత వరకు మీరు దానిని గమనించనప్పటికీ, ఇది గణనీయమైన జుట్టు రాలడాన్ని సూచిస్తుంది. పోనీటైల్‌ని చూసి జుట్టు మందాన్ని చెప్పవచ్చు.

బట్టతలని గమనించండి బట్టతల అనేది పురుషులలోనే కాదు స్త్రీలలో కూడా వస్తుంది. ముందుగా చేయవలసినది బట్టతల కోసం మీ స్కాల్ప్ చెక్ చేసుకోవడం. మీరు క్రమం తప్పకుండా జుట్టు రాలడాన్ని అనుభవిస్తే, మీరు మీ తలపై బట్టతల కూడా కావచ్చు. మీరు సన్నబడటానికి పాచెస్ గమనించినట్లయితే, ఇది జుట్టు రాలడానికి మొదటి సంకేతాలలో ఒకటి కావచ్చు. కాబట్టి తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే దానిని ఎప్పుడూ పెద్దగా పట్టించుకోకూడదు.

దిండుపై శ్రద్ధ వహించండి నిద్రపోతున్నా 5 నుంచి 20 వెంట్రుకలు రాలడం సహజం. ముఖ్యంగా మీరు కాటన్ దిండుపై పడుకుంటే జాగ్రత్తగా ఉండండి. అవి మీ జుట్టు నుండి తేమను గ్రహిస్తాయి. ఇది జుట్టును పొడిగా మరియు పెళుసుగా చేస్తుంది. కానీ మీరు ఉదయాన్నే మీ దిండుపై చాలా వెంట్రుకలను చూడటం ప్రారంభిస్తే, మీరు అధిక జుట్టు రాలడాన్ని ఎదుర్కొంటున్నారనే సంకేతం కావచ్చు. కాబట్టి మీరు పైన పేర్కొన్న ఏవైనా లక్షణాల ద్వారా ప్రభావితమైతే, మీరు దానిని గుర్తించి, నివారణను కనుగొనాలి.

# ఈ ఆహారాలను చాలా మితంగా తీసుకోండి



ఆర్థరైటిస్, ఇన్ఫ్లమేటరీ జాయింట్ డిజార్డర్.. కీళ్లు, ఇతర కణజాలాలపై ప్రభావం చూపుతాయి. భరించలేని నొప్పికి కారణం అవుతుంది. ఆర్థరైటిస్‌కు చికిత్స లేనప్పటికీ.. ప్రారంభ రోగ నిర్ధారణ లక్షణాల నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడే టిప్స్ చాలానే ఉన్నాయి. ఈ సంవత్సరం ప్రపంచ ఆర్థరైటిస్ డే థీమ్ 'ఇది మీ చేతుల్లోనే ఉంది, చర్య తీసుకోండి'. ఈ నినాదంతో ఆర్థరైటిస్ సమస్యపై పోరాటం మీ చేతుల్లోనే ఉందని, తక్షణమే ఆర్థరైటిస్ సమస్య నుంచి బయటపడేందుకు చర్యలు తీసుకోవాలని నినదించింది డబ్ల్యూహెచ్‌ఓ. ఆర్థరైటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులు, వారి సంరక్షకులు, కుటుంబాలు, ఇతరులను వారి జీవనశైలిని మెరుగుపరచడానికి చర్య తీసుకునే విధంగా ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించడమే దీని లక్ష్యం. ఆర్థరైటిస్ వ్యాధి నివారణకు మంచి పోషకాహారం తీసుకోవడంతో పాటు, శారీరక శ్రమ కూడా చాలా ముఖ్యం. హానీకరమై ఆహారాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వలన కీళ్ల నొప్పుల సమస్య నుంచి బయటపడొచ్చు.

కొన్ని ఆహారాలు, డ్రింక్స్ ఆర్థరైటిస్ సమస్యను, తీవ్రతను తగ్గిస్తుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. జీవన ప్రమాణాన్ని కూడా పెంచుతుందని చెబుతున్నారు. అదే సమయంలో మరికొన్ని ఆహారాలు ఆర్థరైటిస్ సమస్యను మరింత తీవ్రం చేస్తాయని అనేక అధ్యయనాల్లో తేలింది. మరి హానీ తలపెట్టే ఆహారాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

ఆర్థరైటిస్ బాధితులు తినకూడదని ఆహారాలు..

**షుగర్..** ఆర్థరైటిస్‌తో బాధపడేవారు చక్కెరతో చేసిన పదార్థాలను తక్కువగా తినాలి. స్వీట్స్, ఐస్‌క్రీమ్, సోడా మొదలైన వాటికి దూరంగా ఉండాలి.

**ఫ్రై చేసిన పదార్థాలు..** ఫ్రై చేసిన ఆహారాలు, వేయించిన మాంసం, చల్లబడిన ఆహార పదార్థాలు, కాల్చిన ఉత్పత్తులు, ప్యాక్ చేసిన ఆహారం, చిరుతిళ్లు ఆర్థరైటిస్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. వీలైనంత వరకు వీటికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు నిపుణులు.

**ప్రాసెస్ చేసిన ఆహారం..** కొన్ని పరిశోధనల ప్రకారం రెడ్ మీట్, ప్రాసెస్ చేసిన మాంసం ఆర్థరైటిస్ సమస్యను మరింత తీవ్రం చేస్తుంది. ప్రాసెస్ చేసిన పాలు, పాల ఉత్పత్తులలోని ప్రొటీన్ కీళ్ల చుట్టూ ఉన్న కణజాలానికి ఇబ్బంది కలిగిస్తుంది. రెడ్ మీట్‌లో ఉండే సంతృప్త కొవ్వులు వాపును మరింత పెంచుతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి.

**ఒమేగా-6..** ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉండే పదార్థాలు అతిగా తీసుకోవద్దు. మొక్కజొన్న, కుసుమ, పొద్దుతిరుగుడు, వేరుశెనగ, సోయా నూనెలను అధికంగా తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పుల సమస్య మరింత పెరిగే అవకాశం ఉంది.

**సంతృప్త కొవ్వులు అధికంగా ఉండే ఆహారాలు..** సంతృప్త కొవ్వులు, అడ్వాన్స్‌డ్ గ్లైకేషన్ ఎండ్ ప్రొడక్ట్స్.. మయోనైస్, వనస్పతి, క్రీమ్ చీజ్, వెన్న, చీజ్‌లలో ఎక్కువగా ఉంటాయి. వీటికి దూరంగా ఉండటం మంచిది. వీటి వినియోగం పరిమితంగా ఉండాలి. లేదంటే ఆర్థరైటిస్ సమస్య మరింత పెరిగే ఛాన్స్ ఉంది.

**ఆల్కహాల్..** ఆల్కహాల్ ఆర్థరైటిస్ లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తుంది. ఈ కారణంగా ఆర్థరైటిస్ లక్షణాలు ఉన్నవారు మద్యపానాన్ని పరిమితం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

**గుడ్లు అధికంగా తినొద్దు..** సాధారణంగా గుడ్లు తింటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందనేది మనందరికీ తెలిసిందే. అయితే, ఆర్థరైటిస్‌తో బాధపడేవారు గుడ్లను అధికంగా తినొద్దని సూచిస్తున్నారు నిపుణులు. గుడ్ల సొనలో అధిక స్థాయిలో అరాకిడోనిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కీళ్లలో మంట కలిగిస్తుంది. అందుకే కొడిగుడ్లను మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు.

**ఉప్పు తగ్గించాలి..** ఆహారాలలో ఉప్పు వినియోగాన్ని తగ్గించాలి. చీజ్, క్యాన్డ్ సూప్, రొయ్యలు, పిజ్జా, ప్రాసెస్ చేసిన ఆహారాలలో ఉప్పు శాతం ఎక్కువగా ఉంటుంది. వీటిని పరిమితంగా తీసుకోవాలి.

# 30 ఏళ్లు దాటాయా? ముఖం డల్‌గా మారుతోందా..?



30 ఏళ్ల తర్వాత చర్మ సంరక్షణ: 30 ఏళ్ల తర్వాత చర్మం కాంతి తగ్గడం ప్రారంభమవుతుంది. అందుకే ఈ వయసు తర్వాత చర్మానికి ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఈ వయసులో మహిళలు చర్మంపై పెద్దగా శ్రద్ధ చూపరు. అటువంటి పరిస్థితుల్లో 30 ఏళ్ల తర్వాత చర్మంలో లూజ్‌నెస్ ఏర్పడుతుంది, దాని వల్ల ముఖం అందం తగ్గిస్తుంది. 30ఏళ్లు పై బడినప్పుడు.. ముఖంపై ఫైన్ లైన్లు, రంధ్రాలు, డార్క్ పిగ్మెంట్లు, చర్మం నిస్తేజంగా కనిపిస్తుంది. చర్మం ఉత్పత్తి చేసే చర్మంలో నూనె లేదా సెబమ్ లేకపోవడంతో చర్మం పొడిబారిపోతుంది. ఇది చర్మంలో తేమ కారణంగా కూడా జరగవచ్చు. దానిని హైడ్రేట్ గా ఉంచడం చాలా అవసరం. దవడపై డార్క్ స్పాట్స్ మరియు మొటిమలు ఏర్పడుతుంటాయి. హార్మోన్ల వైవిధ్యాలు లేదా పెరిగిన ఒత్తిడి స్థాయిలు సెబమ్ అధిక ఉత్పత్తికి కారణమవుతాయి, దీని ఫలితంగా దవడ లైన్ మొటిమలు ఏర్పడతాయి. అప్పుడే మీరు మీ చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ప్రారంభించాలి. అందువలన ఈ సమయంలో చర్మం కోసం ప్రత్యేక శ్రద్ధ అవసరం.

మాయిశ్చరైజర్ వాడకం- 30 ఏళ్ల తర్వాత చర్మాన్ని మాయిశ్చరైజింగ్ చేయడం చాలా ముఖ్యం. మాయిశ్చరైజర్ చర్మానికి పోషణనిచ్చి చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. మీ చర్మ రకాన్ని బట్టి మాయిశ్చరైజర్‌ని ఎంచుకోండి. మాయిశ్చరైజర్‌ని ఉపయోగించడం వల్ల చర్మంలో తేమ అలాగే ఉంటుంది. ఇది ముడతల సమస్యను తొలగించడంలో సహాయపడుతుంది.

టోనర్ చర్మంపై టోనర్ ఉపయోగించడం చాలా ముఖ్యం. టోనర్ వాడకం వల్ల చర్మం లోపల ఉండే మురికిని శుభ్రపరుస్తుంది. చర్మం యొక్క pH స్థాయిని కూడా నిర్వహిస్తుంది. టోనర్ వాడకంతో చర్మం పొడిబారడం అనే సమస్య కూడా తొలగిపోతుంది. టోనర్ చర్మాన్ని శుభ్రపరచడం ద్వారా మెరిసేలా చేయడంలో సహాయపడుతుంది.

సీరం- సీరమ్ అప్లై చేయడం ద్వారా చర్మ కణాలు బాగుపడతాయి. రాత్రిపూట సీరమ్‌ను ఉపయోగించడం వల్ల అనేక చర్మ సమస్యల నుండి బయటపడవచ్చు. సీరమ్ చర్మానికి పోషణనిచ్చి మెరుస్తుంది.

సన్‌స్క్రీన్ ఉపయోగించండి- ముఖ సంరక్షణ కోసం సన్‌స్క్రీన్ ఉపయోగించడం అవసరం. సన్‌స్క్రీన్ ఉపయోగించడం వల్ల చర్మం దెబ్బతినకుండా చేస్తుంది.

# నిద్రపోయే ముందు ఈ పాలు తాగితే.. చలికాలంలో వ్యాధులకు చెక్ పెట్టవచ్చు..!



కొన్ని రోజుల్లో చలికాలం స్టార్ట్ అవుతుంది. ఈ కాలంలో ఆరోగ్య సమస్యలూ ఎక్కువనే చెప్పాలి. వింటర్‌లో జలుబు, దగ్గు, ఆస్తమా.. ఇలా రకరకాల ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయి. దీంతో ఏ పనీ చేయకముందే అలసట, నీరసం దరిచేరతాయి. ఈ సమస్యలకు చెక్ పెట్టడానికి.. ఇమ్యూనిటీని పెంచుకోవడం చాలా ముఖ్యం. శీతాకాలంలో అనారోగ్యాల బారిన పడకుండా.. ఓ ఆయుర్వేద డ్రింక్ మనల్ని రక్షిస్తుందని ఆయుర్వేద డాక్టర్ అపర్ణ పద్మనాభం అన్నారు. ఇది మన రోగనిరోధక శక్తిని బలపరుస్తుందని చెప్పారు. ఈ డ్రింక్‌కు డాక్టర్ అపర్ణ పద్మనాభం 'స్పైసీ మిల్క్' అని పేరు పెట్టారు. దీన్ని రాత్రిపూట నిద్రపోయే ముందు తాగితే.. ఇమ్యూనిటీ పెరుగుతుందని, శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తుందని అన్నారు.

'స్పైసీ మిల్క్' తయారు చేసుకోవడానికి, ముందుగా మసాలా సిద్ధం చేసుకోవాలి. దీన్ని తయారు చేయడానికి ఐదు పదార్థాలు అవసరం. దీనికి 200 ml నెయ్యి, 300 గ్రాముల పసుపు, , 50 గ్రాముల శొంఠి పొడి, 25 గ్రాముల నల్ల మిరియాల పొడి, 15 గ్రాముల దాల్చిన చెక్క పొడిని తీసుకోవాలి. దీన్ని ప్రిపేర్ చేయడానికి, ఒక మందపాటి గిన్నె తీసుకుని స్టౌ మీద పెట్టండి. దానిలో నెయ్యి వేసి, చిన్న మంట మీద వేడి చేయాలి. దానిలో పసుపు వేసి మూడు నిమిషాలు తిప్పండి. ఆ తర్వాత మిగిలిన మసాలా పొడులు వేయ్యండి. పసుపు వాసన పోయేంత వరకు, దాని రంగు మారే వరకు ఈ మిశ్రమాన్ని వేయించాలి. ఆ తర్వాత ఫ్లేమ్ ఆపేయండి.

**ఎలా తీసుకోవాలి..** రాత్రి నిద్రపోయే ముందు ఈ 1 టీస్పూన్ మిశ్రమాన్ని గోరువెచ్చని పాలలో వేసుకుని తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి రోజూ ఈ పాలు తాగితే ఇమ్యూనిటీ పెరుగుతుందని అంటున్నారు. ఈ ఇమ్యూనిటీ బూస్టింగ్ డ్రింక్ ఒక నెల రోజుల పాటు తాగితే.. చలికాలంలో వచ్చే వ్యాధులు మనల్ని యటాక్ చేయలేవని అన్నారు.

ప్రతిరోజూ ఈ 'స్పైసీ మిల్క్' తాగితే.. జలుబు, అలెర్జీలు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల నుంచి ఉపశమనం పొందవచ్చు.

## తెదేపా జిల్లా కార్యదర్శి మువ్వల మృతి

### మువ్వల పాడె మోసిన-మాజీ ఎమ్మెల్యేలు పీలా, పల్లా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి "మువ్వల అప్పల నాయుడు మృతి పార్టీకి, ఆ ప్రాంత ప్రజలకు తీరని లోటు"అని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జీ పీలా గోవింద సత్యనారాయణ, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులుపల్లా శ్రీనివాసరావు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీష్ అన్నారు. వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా అప్పల నాయుడు పార్థివ దేహానికి టీడీపీ జెండాను కప్పారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా అప్పల నాయుడు అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యేలు పల్లా,పీలా పాడెను మోశారు.పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ జెండాను మోసారని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గా యాదవ కులానికి ఎనలేని సేవాలందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గంలో ని తెలుగుదేశం పార్టీ నాయకులు కాయల మురళి, కొణతాల శ్రీనివాసరావు, పచ్చికుర రాము, నంబారు శ్రీనివాసరావు, ఉగ్గిన రమణమూర్తి, మాజీ ఎంపీపీ పంచదార్ల లక్ష్మి- సూరిబాబు, మరపురెడ్డి సత్యనారాయణ,బోడి వెంకటరావు, సింహాచలం యాదవ్, కొత్తపల్లి జయరాజు, మోసా నూకరాజు, కరణం పవన్ కుమార్,కార్యకర్తలు, జిల్లాలోని యాదవ సంఘం నాయకులుభరణి కాన బాబురావు,సభ్యులు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డిజిటల్ లైబ్రరీలు గ్రౌండింగ్ చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ అభివృద్ధి భవన నిర్మాణ పనులలో భాగంగా డిజిటల్ లైబ్రరీల పనులు గ్రౌండింగ్ చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది అన్నారు. గురువారం గ్రామ పంచాయితీ భవనాలు, హెల్త్ క్లీనిక్ లు, రైతు భరోసా కేంద్రాలు, ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ గ్రామాలు, జలజీవన్ మిషన్ పనులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతంలోని అర్ సి పి ఎల్ డబ్ల్యూ ఇ రోడ్ల నిర్మాణానికి అటవీ అనుమతులు మంజూరు నివేదికలను పంపించాలని అన్నారు. జిల్లా లోని మండల ఇంజనీరింగ్ అధికారులు, డి ఈ ఈ లను ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాలని సూచించారు. జలజీవన్ మిషన్ క్రింద గ్రామాల్లో ఇంటింటికీ మంచి నీరు అందించే కార్యక్రమం లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు, ప్లాస్టిక్ వ్యర్థాలు వేరుచేసే చెత్త నుండి సంపద కేంద్రాల నిర్వహణను పరిశీలించాలన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రాధాన్యతా అభివృద్ధి పనుల నిర్మాణాలకు సిమెంట్ కొరత లేకుండా సరఫరా చేయాలని కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్ , జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె. రామచంద్రరావు, జిల్లా గ్రామీణ సరఫరా ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, పంచాయతీరాజ్ అధికారి ఎమ్.వి. జి. కృష్ణాజి, జిల్లా పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి జె.శాంతిశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు సంఘటితం కావాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ఓటర్ల తో ఎన్నికల్లో పదవులు పొందుతున్న నాయకులు పదవులు వచ్చాక వెనుకబడిన పేద వర్గాలకు ఎటువంటి లాభం చేకూర్చడం లేదని పైడారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో వెనుకబడిన తరగతుల వారికి 56 కార్పొరేషన్ చైర్మన్లు 600 డైరెక్టర్లుగా పదవులు ఇచ్చారు. అయితే వీరు ఏ ఒక్క వెనుకబడిన తరగతుల వారికి ఎటువంటి ప్రయోజనము చేకూర్చలేదని పైడారావు విమర్శించారు. కనీసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ఎటువంటి రుణ సదుపాయాలు కలిగించలేదని ఒక్క రూపాయి కూడా కార్పొరేషన్ చైర్మన్ లు ఖర్చు చేయలేదని వారికి మాత్రం చైర్మన్ లకు సుమారు 60 వేలు డైరెక్టర్లకు 12000 చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తున్నారని పైడారావు అన్నారు.వారికి పదవులు ఇచ్చి రెండు సంవత్సరాల పూర్తవుతుందని ఈనెలా ఆఖరికి వారి పదవీకాలం ముగుస్తుందని అయినా ఏ ఒక్కరికి న్యాయం చేయలేదని అన్నారు

రాష్ట్రంలో ఉన్న అన్ని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలు వారు ఒక వేదిక పైకి వచ్చి ఉమ్మడి కార్యాచరణ చేయాలని పైడారావు విజ్ఞప్తి చేశారు.

దీనిపై ఒక ఉమ్మడి కార్యాచరణ చేయటానికి విశాఖపట్నంలో సమావేశం ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని ఇందులో అన్ని మైనారిటీవెనుకబడిన వర్గాలు పాల్గొంటాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గతంలో మాదిరే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కలిగించి చిరు వ్యాపారులకు రుణ సదుపాయం కల్పించి వెనుకబడిన వర్గాల వారికి న్యాయం చేకూర్చాలని పైడారావు ప్రభుత్వాన్ని కోరారు

# వైజాగ్ స్టీల్‌పై .. హైకోర్టు కీలక వ్యాఖ్యలు



**అమరావతి:** విశాఖ స్టీల్ ప్లాంట్ వివిశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో హై కోర్టు సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ దాఖలు చేసిన పిటిషన్‌ని విచారిస్తోంది. ఈ సందర్భంగా కొన్ని కీలక ప్రశనలు ఈ విచారణలో ముందుకు వచ్చాయి. విశాఖ ఉక్కు లాభాల బాటలో నడుస్తోంది. అలాంటి కర్మాగారాన్ని ఎందుకు ప్రైవేటీకరించాలని కేంద్రం చూస్తోంది అన్న దాని మీద హై కోర్టు జవాబు కోసం మోడీ సర్కార్ కి నోటీసులు జారీ చేసింది.దీని మీద సవివరమైన జవాబు అఫిడవిట్ రూపంలో కేంద్రం దాఖలు చేయాల్సి ఉంది. నిజానికి ఇప్పటికే విశాఖ ఉక్కు లాభాల బాటలో ఉంది. అతి పెద్ద ఉక్కు సామర్థ్యం కలిగి దేశంలో అన్ని ఫ్యాక్టరీల కంటే అగ్ర స్థానంలో ఉంది. అదే విధంగా విశాఖ ఉక్కులో ఉత్పత్తి చేసే స్టీల్ చాలా నాణ్యత కలిగినది. అంతర్జాతీయంగా కూడా దానికి ఎంతో డిమాండ్ ఉన్నది.మరి ఇన్ని మంచి లక్షణాలు ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ని పనిగట్టుకుని ప్రైవేట్ పరం ఎందుకు చేస్తున్నారు అన్నది మౌలికమైన ప్రశ్న. విశాఖ ఉక్కు విషయంలోనే ఎందుకు ఇలా చేస్తున్నారు అన్నది కూడా సందేహం కలిగించే విషయం. ఇక విశాఖ ఉక్కుకు సొంత గనులు లేవు. ఓపెన్ మార్కెట్ లో ముడి ఇనుముని అధిక ధరలు పెట్టి కొనుగోలు చేయాల్సి వస్తోంది. దీని వల్ల విశాఖ ఉక్కుకు అధిక నిర్వహణ భారం అవుతోంది.

దేశంలో ఏ ఒక్క స్టీల్ ప్లాంట్కూడా సొంత గనులు లేకుండా లేదు. అన్నింటికీ కేంద్రం సొంత గనులు కేటాయిస్తోంది. ఆఖరుకు ప్రవైట్ ఉక్కు కర్మాగారాలకు సొంత గనులు కేటాయిస్తోంది. కానీ ఏమి పాపం చేసిందో కానీ మూడున్నర దశాబ్దాలుగా ఉత్పత్తి రంగంలో ఉన్న విశాఖ ఉక్కుకు మాత్రం సొంత గనులు లేవు. దీని మీద ఎన్ని సార్లు కేంద్రానికి మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదు.ఇదే విషయం మీద ఉక్కు కార్మిక సంఘాలు ఉద్యోగులు కూడా డిమాండ్ చేస్తున్నాయి. నిర్వహణ పరమైన భారాలు తగ్గించుకుంటే విశాఖ ఉక్కు చాలా సులువుగా లాభాల బాటలోకి వస్తుందని చెబుతున్నారు. ఇక సొంత గనులు లేకపోయినా కూడా ఇతరాత్రా విశాఖ ఉక్కుకు ఉన్న సామర్థ్యంతో లాభాలను ఇప్పటికే గడిస్తూనే ఉంది.

దాంతో విశాఖ ఉక్కుని ఎందుకు ప్రైవేట్ పరం చేస్తున్నారో చెప్పాలని కేంద్రానికి హై కోర్టు నోటీసులు జారీ చేసింది. దీనికి కేంద్రం ఏమని జవాబు ఇస్తుంది అన్నది ఇక్కడ చూడాలి. అంతే కాదు కేంద్రానికి హై కోర్టు కీలకమైన సూచనలు చేసింది. విశాఖ ఉక్కుని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని ప్రైవేట్ ఆలోచనలు పున పరిశీలించాలని కూడా కోరుతోంది. మొత్తానికి హై కోర్టులో ఉన్న ఈ అంశం మీద విశాఖ ఉక్కు కార్మికులు అంతా కోటి ఆశలు పెట్టుకున్నారు. కేంద్రం దీని మీద కనుక సానుకూలంగా స్పందిస్తే విశాఖ ఉక్కుకు కష్టాలు తీరినట్లే అనుకోవాలి.షయంలో హై కోర్టు సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ దాఖలు చేసిన పిటిషన్ ని విచారిస్తోంది. ఈ సందర్భంగా కొన్ని కీలక ప్రశనలు ఈ విచారణలో ముందుకు వచ్చాయి. విశాఖ ఉక్కు లాభాల బాటలో నడుస్తోంది. అలాంటి కర్మాగారాన్ని ఎందుకు ప్రైవేటీకరించాలని కేంద్రం చూస్తోంది అన్న దాని మీద హై కోర్టు జవాబు కోసం మోడీ సర్కార్ కి నోటీసులు జారీ చేసింది.దీని మీద సవివరమైన జవాబు అఫిడవిట్ రూపంలో కేంద్రం దాఖలు చేయాల్సి ఉంది. నిజానికి ఇప్పటికే విశాఖ ఉక్కు లాభాల బాటలో ఉంది. అతి పెద్ద ఉక్కు సామర్థ్యం కలిగి దేశంలో అన్ని ఫ్యాక్టరీల కంటే అగ్ర స్థానంలో ఉంది. అదే విధంగా విశాఖ ఉక్కులో ఉత్పత్తి చేసే స్టీల్ చాలా నాణ్యత కలిగినది. అంతర్జాతీయంగా కూడా దానికి ఎంతో డిమాండ్ ఉన్నది.మరి ఇన్ని మంచి లక్షణాలు ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ని పనిగట్టుకుని ప్రైవేట్ పరం ఎందుకు చేస్తున్నారు అన్నది మౌలికమైన ప్రశ్న. విశాఖ ఉక్కు విషయంలోనే ఎందుకు ఇలా చేస్తున్నారు అన్నది కూడా సందేహం కలిగించే విషయం. ఇక విశాఖ ఉక్కుకు సొంత గనులు లేవు. ఓపెన్ మార్కెట్ లో ముడి ఇనుముని అధిక ధరలు పెట్టి కొనుగోలు చేయాల్సి వస్తోంది. దీని వల్ల విశాఖ ఉక్కుకు అధిక నిర్వహణ భారం అవుతోంది.

దేశంలో ఏ ఒక్క స్టీల్ ప్లాంట్కూడా సొంత గనులు లేకుండా లేదు. అన్నింటికీ కేంద్రం సొంత గనులు కేటాయిస్తోంది. ఆఖరుకు ప్రవైట్ ఉక్కు కర్మాగారాలకు సొంత గనులు కేటాయిస్తోంది. కానీ ఏమి పాపం చేసిందో కానీ మూడున్నర దశాబ్దాలుగా ఉత్పత్తి రంగంలో ఉన్న విశాఖ ఉక్కుకు మాత్రం సొంత గనులు లేవు. దీని మీద ఎన్ని సార్లు కేంద్రానికి మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదు.ఇదే విషయం మీద ఉక్కు కార్మిక సంఘాలు ఉద్యోగులు కూడా డిమాండ్ చేస్తున్నాయి. నిర్వహణ పరమైన భారాలు తగ్గించుకుంటే విశాఖ ఉక్కు చాలా సులువుగా లాభాల బాటలోకి వస్తుందని చెబుతున్నారు. ఇక సొంత గనులు లేకపోయినా కూడా ఇతరాత్రా విశాఖ ఉక్కుకు ఉన్న సామర్థ్యంతో లాభాలను ఇప్పటికే గడిస్తూనే ఉంది.

దాంతో విశాఖ ఉక్కుని ఎందుకు ప్రైవేట్ పరం చేస్తున్నారో చెప్పాలని కేంద్రానికి హై కోర్టు నోటీసులు జారీ చేసింది. దీనికి కేంద్రం ఏమని జవాబు ఇస్తుంది అన్నది ఇక్కడ చూడాలి. అంతే కాదు కేంద్రానికి హై కోర్టు కీలకమైన సూచనలు చేసింది. విశాఖ ఉక్కుని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని ప్రైవేట్ ఆలోచనలు పున పరిశీలించాలని కూడా కోరుతోంది. మొత్తానికి హై కోర్టులో ఉన్న ఈ అంశం మీద విశాఖ ఉక్కు కార్మికులు అంతా కోటి ఆశలు పెట్టుకున్నారు. కేంద్రం దీని మీద కనుక సానుకూలంగా స్పందిస్తే విశాఖ ఉక్కుకు కష్టాలు తీరినట్లే అనుకోవాలి.

# సిదిరి అప్పలరాజుపై మావోల ఆగ్రహం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజుపై మావోయిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒక లేఖ విడుదల చేశారు. గతంలో మావోయిస్టు పార్టీ పంపిన లేఖపై చర్యలు తీసుకుంటామని మంత్రి అప్పలరాజు చెబుతుండటం సరికాదన్నారు. తమపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆపాలని హెచ్చరించారు. గతంలో చంద్రబాబుపై తాము దాడి చేశామని.. అలాగే మాధవ రెడ్డిని హత్య చేశామని మావోయిస్టులు గుర్తు చేశారు. తమకు వైసీపీ అయినా తెలుగుదేశమైనా ఒకటే అన్నారు. ప్రజల మేలు కోసమే తాము పనిచేస్తామన్నారు. ఈ మేరకు ఆంధ్ర-ఒడిశా బోర్డర్ కమిటీ వైపీఎస్ కార్యదర్శి అశోక్ పేరుతో లేఖ విడుదల చేశారు. ఈ లేఖ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.గతంలో ఆంధ్రా-ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట లేఖ విడుదల అయిన సంగతి తెలిసిందే. ఈసారి విప్లవ యువజన సంఘం (వైపీఎస్) కార్యదర్శి అశోక్ పేరిట లేఖ వచ్చింది. తాము గతంలో విడుదల చేసిన లేఖపై మంత్రి అప్పలరాజు దుష్ప్రచారం మానుకోవాలని తాజా లేఖలో మావోయిస్టులు హెచ్చరించారు. అదేవిధంగా మంత్రికి వత్తాసు పలుకుతున్న ఓ రెండు పత్రికల యాజమాన్యాలు కూడా పద్ధతి మార్చుకోవాలన్నారు. తమ నిబద్ధతను ప్రశ్నించడంపై ఆ లేఖలో మావోయిస్టులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. మావోయిస్టు ప్రజా సంఘాల నాయకులుగా చెలామణి అవుతున్న దుష్ట చతుష్టయం మంత్రికి లోపాయికారిగా ఇస్తున్న సలహాలు సూచనలు సహకారాలు మానుకోవాలని హితవు పలికారు.మావోయిస్టుల లేఖ యథాతథంగా ఇలా ఉంది... '

ప్రియమైన ప్రజలారా విప్లవాభిమానులారా మంత్రి సీదిరి అప్పలరాజు ఆయన అనుయాయులు చేస్తున్న భూదందాని బయటపెట్టి వారు అక్రమంగా ఆక్రమించిన రామకృష్ణాపురం సూది కొండ నెమలికొండ తదితర భూముల నుంచి తక్షణమే వైదొలగాలని ఆ భూములు ఈ ప్రాంత పేద ప్రజలకే చెందాలని ప్రజల తరపున మాట్లాడిన మావోయిస్టు పార్టీ పైన అపార్టీ ఆంధ్ర - ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీపైన మంత్రి అప్పలరాజు సోషల్ మీడియాలో విరుచుకుపడడం పార్టీ పంపిన లెటర్ను ప్రచారం చేసిన వారిపై చర్యలు ఉంటాయని భయపెట్టడం అతని దివాళాకోరు రాజకీయాలకు పరాకాష్ట' అని మావోయిస్టులు ఆ లేఖలో మండిపడ్డారు.మంత్రి సీదిరి అప్పలరాజుకు వత్తాసు పలుకుతున్న చిక్కోలు పేపర్ జగదీష్ జనం ఈవెనింగ్ పేపర్ రమణ సోషల్ మీడియాలో హల్చల్ చేస్తూ తెలుగుదేశం హయాంలో జరిగినవాటికి మావోయిస్టు పార్టీ నోరు ఎందుకు విప్పలేదని నోరు పారేసుకున్నారు. అప్పుడు మాట్లాడని పార్టీకి ఇప్పుడు మాట్లాడే అర్హత లేదని కూడా కితాబిచ్చారు అంటూ మావోయిస్టులు లేఖలో ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడుపై అలిపిరిలో దాడి విషయం ఇదే జిల్లాలో ఎంపీ కింజరాపు ఎర్రంనాయుడుపైన దాడి విషయం హెరీం మంత్రి మాధవ రెడ్డిని అంతమొందించిన విషయం తెలిసి మాట్లాడుతున్నారో లేక తెలియక మాట్లాడుతున్నారో అంటూ మావోయిస్టులు లేఖలో ధ్వజమెత్తారు.దోపిడీలు దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఏ రాజకీయ పార్టీ అయినా అది వైసీపీ కావచ్చు లేదా తెలుగుదేశం కావొచ్చు. ఏదైనా మావోయిస్టు పార్టీ ముందు ఒక్కటే అని గుర్తుంచుకోవాలి. ఎక్కడ అన్యాయాలు అక్రమాలు జరుగుతుంటాయో అక్కడ మావోయిస్టు పార్టీ పేదప్రజల తరపున నిలబడి మాట్లాడుతుందన్నది జగమెరిగిన సత్యం. మావోయిస్టు పార్టీ సభ్యులు ప్రజల కోసమే జీవిస్తారు. ప్రజల కోసమే మరణిస్తారు. ఇదే నడుస్తున్న చరిత్ర ఆ లేఖలో మావోయిస్టులు ఘాటుగా స్పందించారు.మహత్తర త్యాగాల బాటలో పయనిస్తున్న మావోయిస్టు పార్టీపై మంత్రి వాని అనుచరులు ఇక్కడ మావోయిస్టు పార్టీ ప్రజా సంఘాల నాయకులుగా చెలామణి అవుతున్న దుష్ట చతుష్టయం (పోతనపల్లి అరుణ జోగి కోదండం పత్తిరి దానేసు కొర్రయి నీలకంఠం) లోపాయికారిగా ఇస్తున్నసూచనలు సలహాలు సహకారంతో చాలా దురహంకారపూరితంగా నోటికి వచ్చినట్లు వాగడం అధికార మదంతో విర్రవీగడం ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. వీరి అకృత్యాలకు చరమ గీతం పాడే రోజు దగ్గరలోనే ఉందని మరచిపోవద్దని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం. అలాగే దుష్ట చతుష్టయం వీరి వీరి పద్ధతులు మార్చుకోవాలని లేని యెడల ప్రజల కోపానికి గురికాక తప్పరని తెలియజేస్తున్నాం అంటూ ఘాటు హెచ్చరికలు జారీ చేశారు.వీరి దోపిడీ దౌర్జన్యాలకు ముగింపు పలికి ప్రజలకు క్షమాపణ చెప్తే చరిత్ర క్షమిస్తుంది. లేనియెడల చరిత్రలో ప్రజా శత్రువులకు పట్టిన గతే వీరికీ పట్టక మానదు. అప్పుడు వీరిని ఆదుకోడానికి ఎవ్వరూ ఉండరు. ఇదే చారిత్రక సత్యం. అందుకే వీరు ఇప్పటికైనా మించిపోయింది లేదని గుర్తించడం మంచిది. అలాగే ప్రజలకోసం పనిచేస్తున్న మావోయిస్టు పార్టీపై వీరు పన్నుతున్న కుతంత్రాలను చేస్తున్న దుష్ప్రచారాలను ఖండించవలసినదిగా ప్రజలను కోరుతున్నాం అంటూ విప్లవ యువజన సంఘం ఆంధ్ర-ఒడిశా బోర్డర్ కమిటీ అశోక్ కార్యదర్శి పేరిట లేఖ వైరల్ అవుతోంది.నేరుగా మంత్రి సీదిరి అప్పలరాజుకు హెచ్చరికలు జారీ చేయడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆ లేఖపై దర్యాప్తు చేస్తున్నారు.

# ఒక్క రాజధాని వద్దు మూడు రాజధానులు ముద్దు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ వై.సి.పి పార్టీ కార్యాలయంలో పరిపాలన వికేంద్రీకరణ కు మద్దతు గా అందరూ కలిసి రావాలని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర పీసీసీ సభ్యులు పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కట్టుబడి పని చేస్తున్నారని గత పొరపాట్లు మళ్ళీ పునరావృతం కాకూడదని మళ్ళీ ప్రాంతాల మధ్య అభివృద్ధి సమస్యలు రాకుండా అందరూ సమానంగా ముందుకు రావాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారు అని, ఈరోజు కేవలం అభివృద్ధి అంత హైదరాబాద్ లో నివృత్తి చేయడం వల్ల ప్రాంతాల మధ్య తారతమ్యం వచ్చి విడిపోతే వచ్చే నష్టాన్ని మనం ఇప్పటికే చూసి ఉన్నామని, మళ్ళీ అదే సమస్య తల్లెత్తకుండా చూడాలని చూస్తుంటే కేవలం రాజకీయ ఎజెండా కోసం రాజకీయ ప్రాప్తి కోసం కావాలని కొందరు రైతులు మూసుగులో రాద్ధాంతం చేస్తున్నారని, అమరావతి తరలి పోతుంది అని అబద్ధాలు ప్రచారం చేసే వారు అమరావతి తో పాటు కర్నూలు, వైజాగ్ కూడా అభివృద్ధి చెందుతాయని ఎందుకు చెప్పడం లేదని, వైజాగ్ అభివృద్ధి చెందితే ఉత్తరాంధ్ర, అన్ని వర్గాలు ప్రజలు సంతోషంగా ఉంటారని, కేవలం చంద్రబాబు నాయుడు ఆయన పార్టీ నేతలకు రాజకీయాలు తప్పా రాష్ట్ర భవిష్యత్ మీద కానీ, రాష్ట్ర ప్రజలు మీద కానీ ఏమాత్రం ప్రేమ లేదని తెలిపారు.

అనంతరం పరవాడ గ్రామం సినిమా హాల్ జంక్షన్ కూడలి లో మానవహారం నిర్వహించి లిఒక్క రాజధాని వొద్దు - మూడు రాజధానులు ముద్దులి అన నినాదం తో ముందుకు సాగుతూ ,వికేంద్రీకరణ కు మద్దతు గా ఈ నెల 15 న శనివారం జరగబోయే విశాఖ గర్జన కు ప్రతి పంచాయతీ నుండి ప్రతీ ఒక్కరూ వచ్చి మన విశాఖ వాసుల గళం వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పి ఎస్ రాజు వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు , బుస అప్పలరాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , ఉపసర్పంచ్ బండారు రామారావు, పెద్ద చెరువు ఆయకట్టు దారుల అధ్యక్షుడు రెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.


**SITUATION VACANT**
Medical representative for 41 yrs old reputed organizagtion at Vizianagaram.
Call :8685663763

**DRY FRUITS**
Sri Lalithambika "Nutri Home DRY FRUITS. Badam Rs.680/- Cashew Rs. 680/-
Call :7680039666

**REQUIRED**
COOK (Male / Female) for hostel at Vizianagaram.
Call :9177734568

**FOR SALE (HOUSE)**
145Sqrd Individual house available at Babametta, Vizianagaram.
Call :8500528021

**FOR SALE (SITE)**
150Sqft 24x60 North facing site at Padmavathi nagar, near Sachivalayam, Vizianagaram
Call :8500528021

**FOR SALE (HOUSE)**
22x48 North facing Individual house available at Babametta, Vizianagaram.
Call :8500528021

**Flat For sale:**
BS Layout, Seethammadhara, Near Port stadium East gate."Only 3 floors. Each floor 2 flats only. Over twenty years old. UDS.50.37 sq yds."Lift facility with two scooters parking. Rs. 55 lakhs contact: Sastry 9848197197

**Flat For sale**
Babametta 2000 sft south faceing 1 fllor trible bed room aviable if u want pls call me my contact no 8500528021

**Flat For sale**
Phool bag area 40×60. 267 sqd West facing .only 16500 any interest **call me now 8500528021**

**Flat For sale**
Prakruti Realesate YSR nagar.vuda bit South facing 36×45-180sqd just 9500

**Flat For sale**
VUDA PLOT SALE AT PM PALEM VIZAG""Location : Siddartha Nagar layout"Pm palem to Baba college Road."Pm.palem Last Busstand near."North Facing"160 Sqyds "Sqyd @50000/ slite rate Negotiable.."Ready for construction " Contact"MN Real Estate"9441114657

**Flat For sale**
1360 sq feet . Sai ratana highest.3bhk celling.. cobordes.. 1st floor.101.. Beside MH school.vizianagram.

**Flat For sale**
85 cents"Per cent 3 lakhs"East facing "Sangivalasa,tagarapuvallasa"
Contact No: 8500528021

**Flat For sale**
Site for sale at roluguntla 30 acres with cachew trees (7 lakhs income this year) and coconut trees with farm house "Rs.35lakhs per acre

**Flat For sale**
Babametta individual house 130 sqrd west faceing if u want pls call me my contact no 8500528021

**Flat For sale**
Padmavathi nagar 200 sqrd east faceing if u want pls call me my contact no 8500528021

# మన ఋషులు

భారతీయులారా మీకు ఇవి తెలుసా?

భూమి గోళాకారంలో ఉందని మొదట చెప్పింది మనమే (ఆర్యబట్ట)

భూమికి గురుత్వాకర్షణ శక్తి ఉందని మొదట చెప్పింది మనమే (భాస్కరాచార్య)

ప్రపంచంలో మొట్టమొదటి శస్త్ర చికిత్స చేసింది మనమే (సుశ్రుతుడు)

విద్యుత్ మొట్టమొదట కనిపెట్టింది మనమే (అగస్త్యుడు)

విమాన శాస్త్రాన్ని అందించింది మనమే (భరద్వాజమహర్షి)

భూకంపాలను ముందుగా ఊహించే శాస్త్రమును రాసిన లివరాహమిహిరుడులి మనవాడే

గణితం, భౌతికం, ఖనిజం శాస్త్రాల ఎన్ సైక్లోపీడియా అక్షరలక్ష రాసిన వాల్మీకి మహర్షి మనవాడే

రసాయన శాస్త్రం అందించిన నాగార్జునుడు

కాస్మోలజీ చెప్పిన కపిలుడు

అణువులు గురించి వివరించిన కణాదుడు

DNA గురించి చెప్పిన బోధిధర్మ

మేఘ శాస్త్రాన్ని చెప్పిన అత్రి మహర్షి

మొదటిగా పత్తి నుండి దారాన్ని తీసి వస్త్రాలను తయారుచేసిన ఉత్సమధుడు

సంగీతాన్ని (స.రి.గ. మ. ప) ప్రపంచానికి అందించిన స్వాతి ముని

ఇలా ప్రపంచం కళ్లు తెరవకముందే మన ఋషులు ప్రపంచానికి ఎంత విలువైన విజ్ఞానాన్ని అందించారు

ఎందరో మహానుభావులు అందరికీ వందనములు.

# జోగారావుకు పెరుగుతున్న ప్రజాదరణ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలందరినీ కలుసుకుని, వారి సమస్యలు తెలుసుకుని వాటికి పరిష్కారం చూపిస్తూ, సంక్షేమ పథకాలు అమలు తీరును తెలుసుకుంటు ప్రజలందరి దీవెనలు అందుకుంటూ ముందుకు సాగుతున్నారు ఎమ్మెల్యే అలజంగి జోగారావుపార్వతీపురం పురపాలక సంఘం 14వ వార్డులో గడప గడపనా తిరుగుతూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ వద్దనుంచి పెద్ద యెత్తున ఆశీర్వాదములు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం అర్బన్: ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో పార్వతీపురం పురపాలక సంఘం, బెలగాం ప్రాంతం 14వ వార్డులో ఈరోజు ఉదయం 105వ రోజున ఘనంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభమయినది. గడప గడపకు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు కి స్థానిక 14వ వార్డు మాజీ కౌన్సిలర్ సభ్యులు సరివిసెట్టి శ్రీనివాసరావు దంపతులు, స్థానిక మహిళలు, వైసీపీ నాయకులు, పురపాలక సంఘం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు అంతా కలిసి సాదర స్వాగతం పలికి పుష్పగుచ్చాలను అందచేసి దుస్సాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగినది.అనంతరం గూడ్స్ షెడ్ వీధి వద్ద నుంచి ఎమ్మెల్యే , ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి నేరుగా ప్రతీ ఒక్కరి గడపకు వెళ్లి వారికి తమ సీఎం వైఎస్ జగన్ వైసీపీ ప్రభుత్వం ఈ మూడున్నరెళ్ళ పరిపాలనా కాలంలో అందచేసిన సంక్షేమ పథకాలు లబ్ధిదారులు పొందుతున్న తీరుపై ఆరాతీస్తూ, అర్హులు అందరికీ పథకాలు అందుతున్నదీ లేనిదీ తెలుసుకుని అర్హత ఉండి సాంకేతిక కారణాలు, మరియేయితర కారణాల రీత్యా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకున్న వారి వివరాలు తెలుసుకుని వాటిని నమోదు చేయించి వారికి రానున్న కాలంలో అర్హత మేరకు ఆయా పథకాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు కాలనీ వీధులలో గల సమస్యలను సహితం అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో గడప గడపనా మహిళలు ఎమ్మెల్యే కి నుదుటిన కుంకుమ బొట్టు పెట్టీ, హారతి పట్టి నిండు మనసుతో ఆయన్ను,, సీఎం గారిని దీవించగా వారందరికీ ఎమ్మెల్యే ధన్యవాదములు తెలియచేసి ఇదే ప్రేమాభిమానాలు వచ్చే ఎన్నికలలో చూపించి రాష్ట్ర సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ సీఎం గా గెలిపించు కోవాలని ఎమ్మెల్యే కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, వైస్ చైర్మన్ కొండపల్లి రుక్మిణీ, వైస్ చైర్మన్ ఇండుపూరు గున్నేస్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవి కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ వి శంకర్రావు, మున్సిపాలిటీ పరిధిలో గల వివిధ వార్డుల గౌ, కౌన్సిలర్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కోఆప్షన్ సభ్యులు, స్టేట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఏఎంసి డైరెక్టర్లు, మున్సిపల్ కమిషనర్, అధికారులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీఐతో ప్రశ్నించే తత్వాన్నిపెంచుకోవాలి

## విద్యార్థులకు కాంద్రేగుల వెంకటరమణ విజ్ఞప్తి




**గాజువాక, (విశాఖ సమాచారమ్):** బాధ్యతలను విస్మరించకుండా ఆర్టీఐ చట్టం సహాయంతో ప్రశ్నించగలిగే తత్వాన్ని ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని ఆర్టీఐ చట్టం రాష్ట్ర రిసోర్స్‌పర్సన్, రాష్ట్ర అవార్డుగ్రహీత కాంద్రేగుల వెంకటరమణ పిలుపునిచ్చారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో బుధవారం ఆర్టీఐ చట్టం అమలు దినోత్సవం సందర్భంగా 'విద్యార్థులు ఆర్టీఐ చట్టం' అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజా ప్రయోజనం ఉన్న ఏ సమాచారాన్నైనా అడగడానికి వెనకాడకూడదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏం జరుగుతుందో తెలుకునే హక్కు ఆర్టీఐ చట్టంతో దక్కిందన్నారు. ఉద్యోగ, ఉపాధి నియామకాలు, పోటీ పరీక్షల అవతవకలు నియంత్రణకు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం జరుగు పోటీపరీక్షలు పారదర్శకత, జవాబుదారీతనంగా జరగడానికి ఆర్టీఐ చట్టం దోహదపడుతుందని, ప్రభుత్వ కార్యాలయాల్లోని సమాచారాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. 20 ఏళ్ల నాటి సమాచారమైనా అందుబాటులో ఉంటే ఇచ్చి తీరాల్సిందేనని లేకుంటే అధికార యంత్రాంగం కారణాలు వెల్లడిరచాలని అన్నారు. ప్రభుత్వాన్ని, పాలకులను ప్రశ్నించడానికి సామాన్యునికి సిద్ధించిన వజ్రాయుధమని ఆర్టీఐ చట్టం అని కాంద్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. సమాజ్ వికాస్ సంస్థ అధ్యక్షుడు టి.వి.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో కన్వీనర్ ఎం.జగదీష్ ప్రసాద్, సమాజ హిత సంస్థ కన్వీనర్ కె.వి.ఎస్.నరసింహం, ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్లు ఎం.సత్యప్రకాష్, పి.ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మధు కవి పరిచయాలు

## కవి హృదయాలకు సాహితీ వందనాలు

నా వాల్ పై 175 వ కవిగా నేను పరిచయం చేస్తున్న విశిష్టమైన రచయిత, బహుముఖ ప్రజ్ఞాశాలి లిఆచార్య వెలమల సిమ్మన్న.

ప్రముఖ భాషాశాస్త్రవేత్త, బహుగ్రంథకర్త, విశిష్టసాహితీవేత్త, ప్రఖ్యాత పరిశోధకులు, ఉత్తమ అధ్యాపకులు, శతాధిక విమర్శనాత్మక వ్యాసరచయిత, నిరంతర నిర్విరామ సాహితీ కృషీవలుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి ఆంధ్రా విశ్వవిద్యాలయం పూర్వ ప్రొఫెసర్ లిఆచార్య వెలమల సిమ్మన్నలి గారి గురించి నావైన పదాలలో..

**జనన విశేషాలు**

సిమ్మన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, శ్రీకాకుళం జిల్లా, జలుమూరు మండలం, లితిమడాంలి గ్రామస్తులైన డాక్టర్ లివెలమల కృష్ణమూర్తి - ఆరుద్రమ్మలి దంపతుల సంతానంగా 1955, మార్చి 1న జన్మించారు..

సిమ్మన్నకి ఇద్దరు తమ్ముళ్ళు, ఇద్దరు చెల్లెళ్ళు లిసులోచన, లక్ష్మిలి వున్నారు.. పెద్ద తమ్ముడు లిమన్మధరావులి ఊర్లోనే వ్యవసాయం చూసుకుంటాడు, చిన్న తమ్ముడు లిరంగారావులి ఢిల్లీలో సర్వే విభాగంలో ఉద్యోగి..

**విద్యాభ్యాసం**

సిమ్మన్న ప్రాథమిక విద్య, ఉన్నత విద్య, లితిమడాం లోలి పూర్తి చేశారు. ఇంటర్ నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో, డిగ్రీ విజయనగరం ఎం.ఆర్. కళాశాలలో, ఎం.ఎ ఆంధ్ర విశ్వకళా పరిషత్తులో చదివారు. డాక్టరేట్ పట్టాను కూడా పొందారు.

ఎంతో దీక్షతో సిమ్మన్న గారు సంస్కృతం, హిందీ, తమిళం, ఉర్దూ, లింగ్విస్టిక్స్, ట్రాన్స్లేషన్, ఫంక్షనల్, ఇంగ్లీషు, మొదలైన అంశాల్లో ఏడు డిప్లొమాలు పొందారు..

**కుటుంబ నేపథ్యం**

సిమ్మన్నకి 1986లో లిపార్వతిలి గారికి వివాహం జరిగింది.. వీరికి గీతంలో బి.టెక్ చేసి అమెరికాలో ఉద్యోగం చేస్తున్న కుమారుడు ప్రశాంత్ మరియు ఆంధ్రా యూనివర్సిటీలో ఎం.టెక్ చేసి అమెరికాలో ఎం.ఎస్ చేస్తున్న కూతురు లిప్రియాంకలి వున్నారు.. కూతురుకు పెళ్ళి అయినది, ఆమె భర్త లిఅవినాష్‌లి అమెరికాలోనే ఉద్యోగం చేస్తున్నారు.

**వృత్తి వివరాలు**

సిమ్మన్న 1986లో ఆంధ్రా విశ్వవిద్యాలయంలో లెక్చరర్ ఉద్యోగంలో చేరారు., 1991లో రీడర్ ఇన్ తెలుగు, 2002లో ప్రొఫెసర్ గా పదోన్నతులు పొందారు..

ఆంధ్రా విశ్వవిద్యాలయం లో లితెలుగు ప్రొఫెసర్‌లి గా పనిచేసి పదవీ విరమణ పొందారు..

**బోధనారీతి**

సిమ్మన్న ఎం.ఎ. చదివే రోజుల్లో లిఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి బోధనా విధానానికి ఆకర్షితులై అదే రీతిలో పాఠ్యాంశ విశ్లేషణ వివరణ ఇవ్వాలనే పట్టుదలతో అధ్యయనం చేస్తున్న అంశాన్ని కూలంకషంగా పరిశీలించి, క్లిష్టమైన పాఠ్యాంశాన్ని సైతం సులభమైన పద్ధతిలో దూరవిద్యా కేంద్రాల్లో ప్రత్యేకంగా నిర్వహించే తరగతుల్లో బోధించారు..

ఆంధ్ర విశ్వకళా పరిషత్, స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్లో తెలుగుశాఖలో అధ్యాపక ధర్మం నిర్వహిస్తూ విద్యార్థుల మస్తిష్క క్షేత్రాల్లో అక్షర బీజాలు వెదజల్లుతూ, ఉత్తమ ఫలాలు అందుకుంటూ, తెలుగు సాహితీ సరస్వతికి సేవలందించారు.. ఉపాధ్యాయుడు నిత్యవిద్యార్థి అనే సూక్తిని సార్థకం చేస్తూ, సిమ్మన్న గారు విద్యార్థి లోకానికి ఆదర్శంగా నిలిచారు. ,

**సాహితీ ప్రస్థానం**

సిమ్మన్న భాష, సాహిత్యం, వ్యాకరణం, భాషా శాస్త్రం, విమర్శ, పరిశోధన, మొదలైన రంగాలకు సంబంధించి 90 గ్రంథాల్ని రాశారు.. 500కు పైగా పరిశోధన పత్రాలు వ్రాసారు.. భారతి, తెలుగు, నవభారతి, వ్మాయి, తెలుగు విద్యార్థి, సమాలోచన, భావవీణ, మిసిమి, సాహితీ స్రవంతి, చేతన, ఆంధ్రప్రదేశ్, చినుకు, మూసీ, నడుస్తున్న చరిత్ర, తెలుగు వెలుగు ఉపధ్యాయ మిత్ర విశాఖ సంస్కృతి, మొదలైన ప్రముఖ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. 160కి పైగా వివిధ సెమినార్లలో హాజరై విలువైన, ఉత్తమమైన పరిశోధన పత్రాల్ని సమర్పించారు. 50కి పైగా రేడియో ప్రసంగాలు చేసి శ్రోతల్ని అలరించారు.. వీరి గైడెన్స్ లో 28 మందికి ఎం.ఫిల్, 16 మందికి పిహెచ్.డి.లు వచ్చాయి. సిమ్మన్న రచనల పై వివిధ పత్రికల్లో ప్రముఖులు 45 లివ్యాసాలులి రాశారు. వీరి రచనలపై వివిధ విశ్వవిద్యాలయాల్లో లిపరిశోధనలి జరుగుతోంది..

బహు విద్యాయోగ్యతలు కలిగిన ఉత్తమ విద్యార్థిగా, పరిశోధన స్థాయి విద్యార్థులకు మార్గదర్శకునిగా, ఆకాశవాణిలో గళాన్ని వినిపిస్తూ, తన బాణిలో తెలుగు సాహితీ రంగంలో కలాన్ని నడిపిస్తూ, సభల్లో, సెమినార్లలో, ప్రసంగాల ద్వారా సాహితీ అభిమానుల్ని ఆకర్షిస్తూ, విశ్వవిద్యాలయ స్థాయిలో సిమ్మన్న గారు ప్రశంసల్ని, మన్ననలు పొందారు.

సిమ్మన్న పుస్తకాలు చదివి ఉన్నతమైన ఉద్యోగాలు పొందిన వారు

ఆకురాతి పల్లవి ఐఏఎస్, గోపాలకృష్ణ ఐఏఎస్, రాహుల్ ఐఏఎస్, శ్రీధర్ బాబు ఐఏఎస్.

ఇంకా ఇలా చాలా మంది ఉన్నారు..

అలాగే డిగ్రీ లెక్చరర్లు, జూనియర్ లెక్చరర్లు, స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు కూడా ఉన్నారు..

సిమ్మన్న గారి రచనలు (సేకరించినవి), దర్శిని. సాహిత్య మంజరి. సాహిత్యం - ప్రయోజనం. తెలుగు భాషా స్వరూపం. సాహితీ స్రవంతి. విశ్వనాథ శబరి. సాహితీ సౌరభం. తెలుగు భాషా శాస్త్రవేత్తలు. వ్యాకరణ ప్రకాశిక. ప్రముఖ పత్రికా సంపాదకులు. సాహిత్యసుధ. తెలుగు వెలుగు. అన్వేషణ. బోయి భీమన్న సాహితీ సమాలోచన. సాహిత్యం సమాజం. అక్షరార్చన. సాహితీ పరిమళం. సాహిత్య సంపద. సాహితీ రంజని. ఆంధ్రనాయక శతకం - రచనా వైశిష్ట్యం. ఎన్.జి.ఓ. నాటకం-సామాజిక చైతన్యం. వ్యాకరణ సంజ్ఞాకోశం. కృష్ణపక్షం కృష్ణశాస్త్రి భావ కవితా సౌందర్యం. ఆంధ్రప్రశస్తి విశ్వనాథ కవితా వైభవం. అవలోకనం. అక్షరప్రభ. ముత్యాల సరాలు మహాకవి మార్గం. గబ్బిలం - జాషువా దృక్పథం. మహాప్రస్థానం - శ్రీశ్రీకవితాదర్శం. అమృతం కురిసిన రాత్రి తిలక్ కవితాత్మ. బాలవ్యాకరణం - శాస్త్రీయ వ్యాఖ్యానం. సాహితీ వీక్షణం. హృదయ దర్పణం కాళ్ళకూరి నాటకాలు పరిశీలన. సాహిత్య సౌందర్యం. లక్షణ దీపిక. యుగకర్త గురజాడ. కవిత్వం-పరిశీలన. అడివి బాపిరాజు కథలు. కళాతపస్వి బాపిరాజు. తెలుగు శబ్ద పరిణామం. తెలుగు భాషా చంద్రిక. జాషువా పిరదౌసి - ఒక పరిశీలన. బాల వ్యాకరణం (సంజ్ఞ, సంధి, సమాన పరిచ్ఛేదాలు విశ్లేషణ). రసతరంగిణి. తెలుగు సాహిత్య విమర్శ. తెలుగు భాషాకౌముది. తెలుగు భాషాతత్వం. సాహితీ కిరణాలు. బాపిరాజు భాషా వైదుష్యం. ప్రపంచ భాషలు. సంధి తులనాత్మక పరిశీలన. సహృదయలహరి. తెలుగు భాషా దర్పణం. తెలుగు భాషా సంజీవని. తెలుగు భాషా చరిత్ర. భాషా శాస్త్ర వ్యాసాలు. విమర్శ వివేచన. నాటకం సరిశీలన. ఆధునిక సాహిత్య విమర్శ. తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు. ప్రముఖ భాషా శాస్త్రవేత్తలు. తెలుగు భాషా దీపిక. భాషా పరిశోధనా వ్యాసాలు. భాషా శాస్త్ర విజ్ఞానం. భాషా చారిత్రక వ్యాసాలు. భాషానుశీలనం. ఆధునిక భాషాశాస్త్రం. లోచనం. డాక్టర్ సి.ఆర్.రెడ్డి. విమర్శ భారతి. భాషాబోధిని తెలుగు సాహిత్యంలో ప్రక్రియలు విమర్శ సరామర్శ. విమర్శనదర్శనం తెలుగు సాహిత్య చరిత్ర ప్రముఖ సాహిత్య విమర్శకులు. తెలుగు సంస్కృతిపై బౌద్ధమత ప్రభావం. వ్యాస జ్యోతి. సాహితీ మహతి. ప్రాచీన విశిష్ట బాషగా తెలుగు. మాతృభాషలు పరిరక్షణ. గురజాడ భాష.

**బిరుదులు - పురస్కారాలు**

1985లో.. ఆంధ్ర విశ్వకళా పరిషత్, విశాఖపట్నం వారిచే "రఘుపతి వెంకట రత్నం నాయుడు బెస్ట్ థీసెస్ అవార్డు"

1995లో.. ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం వారిచే "బెస్ట్ రీసెర్చర్ అవార్డు".

2001-2002లో.. ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం వారిచే "దళితస్త్రీ" ప్రాజక్టు.

2003లో.. డాక్టర్ పిల్లి శాంసన్ స్మారక సాహితీ పీఠం గుంటూరు వారిచే "డాక్టర్ పిల్లి శాంసన్ స్మారక సాహితీ పురస్కారం.

2005లో.. సాహితీ మిత్రులు సాహితీ సంస్థ - మచిలీపట్నం వారిచే "సాహితీ మిత్రులు సాహితీ పురస్కారం".

2005లో.. ఆంధ్రప్రదేశ్ సాహితీ సాంస్కృతిక సమాఖ్య, శ్రీకాకుళం వారిచే "ఆంధ్ర ప్రదేశ్ సాహితీ సాంస్కృతిక సమాఖ్య పురస్కారం".

2005లో.. ఇండియన్ హైకూ క్లబ్ - అనకాపల్లి వారిచే "ఆచార్య రొక్కం రాధాకృష్ణ సాహితీ పురస్కారం".

2006లో.. ఆంధ్రప్రదేశ్ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశఖరరెడ్డి గారిచేతుల మీదుగా "భాషా విశిష్ట పురస్కారం".

2006లో.. ఆంధ్ర సారస్వత సమితి, మచిలీపట్నం వారిచే "ఉగాది సాహితీ ప్రతిభా పురస్కారం".

2007లో.. శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్ వారిచే "ధర్మ నిధి పురస్కారం".

2007లో.. తెలుగు భాషా బ్రహ్మోత్సవాలు, తిరుపతి సందర్భంగా "ఆత్మీయ పురస్కారం".

2007-2010లో.. తెలుగుశాఖ, ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం వారిచే "బోర్డు ఆఫ్ స్టడీస్ ఇన్ తెలుగు" (పి.జి)చైర్మన్.

2008లో..జ్యోత్స్న కళాపీఠం, హైదరాబాద్ వారిచే "ఉగాది సాహితీ పురస్కారం"

2008లో.. తెలుగు తేజం, విశాఖపట్నం వారిచే "తెలుగు భాషా పురస్కారం".

2008లో.. డైరెక్టర్, యు.జి.సి. జాతీయ సదస్సు, ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం గారిచే "బహుముఖ ప్రజ్ఞాశాలి కట్ట మంచి రామలింగా రెడ్డి" పురస్కారం.

2009లో.. ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం వారిచే "బెస్ట్ ఎకడమీషియన్ అవార్డు".

2009లో.. ఆంధ్ర ప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, విశాఖపట్నం వారిచే "పురిపండా అప్పల స్వామి అవార్డు".

2011లో.. రసభారతి సాహితీ సంస్థ, విజయవాడ వారిచే "విశిష్ట సాహితీ పురస్కారం".

2011లో.. ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమీ, హైదరాబాద్ వారిచే "తెలుగు భాషా చరిత్ర" - హిందీ భాషలోకి అనువాదం.

2012లో.. సత్యమూర్తి చారిటబుల్ ట్రస్టు, విశాఖపట్నం వారిచే "మోదు గురుమూర్తి స్మారక పురస్కారం".

2012లో.. భారత ప్రభుత్వం స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా "విశిష్ట సేవా పురస్కారం".

2012లో.. డాక్టర్ పట్టాభి కళాపీఠం, మచిలీపట్నం వారిచే "గిడుగు రామమూర్తి పంతులు ప్రతిభా పురస్కారం".

2012లో.. సత్యమూర్తి చారిటబుల్ ట్రస్టు 12వ వార్షికోత్సవ సందర్భం, విశాఖపట్నం వారిచే "భాషా బ్రహ్మ" పురస్కారం.

2012లో.. శ్రీమతి కుర్రాకోటి, సూరమ్మ స్మారక సాహితీ అవార్డు ఫౌండేషన్ కమిటీ - ఒంగోలు వారిచే "శ్రీమతి కుర్రాకోటి సూరమ్మ స్మారక సాహితీ పురస్కారం".

2013లో.. (పి.జి) - చైర్మన్, తెలుగు శాఖ, డాక్టర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం, శ్రీకాకుళం గారిచే

"బోర్డు ఆఫ్ స్టడీస్ ఇన్ తెలుగు".

2013లో.. విజయనామ ఉగాది సందర్భంగా ఉత్తరాంధ్ర వెలమ సంక్షేమ సంఘం, విశాఖపట్నం వారిచే "ఉగాది గౌరవ పురస్కారం"

2013లో.. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖా మంత్రి శ్రీ కె. పార్థసారథి గారి చేతులు మీదుగా ప్రతిష్టాత్మకమైన "ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తమ అధ్యాపక అవార్డు".

2013లో.. ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం వారిచే "ఎకడమిక్ సెనేట్ సభ్యులు".

2014లో.. తెలుగు భాషా పరి రక్షణ సమితి, పుంగనూరు, చిత్తూరు వారిచే "తెలుగు వ్మాయ ప్రగతి రత్నాలు పురస్కారం".

2014లో.. ప్రభాసాంబ సాహితీ పీఠం, విశాఖపట్నం వారిచే "భాషా విభూషణ" బిరుదు.

2014లో.. శ్రీ శ్రీ సాయి సరిగమ సేవా సంస్థ, విశాఖపట్నం వారిచే "సాహితీ బ్రహ్మ" అవార్డు.

2015లో.. అప్పటి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతులు మీదుగా శ్రీమన్మథ నామ సంవత్సర ఉగాది సందర్భంగా "విశిష్ట ఉగాది సాహితీ పురస్కారం".

2015లో.. సాహితీ తపస్వి పోలవరపు కోటేశ్వరరావు సాహితీ కళాపీఠం మరియు ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ, విజయవాడ వారిచే "సాహితీ తపస్వి పోలవరపు కోటేశ్వరరావు సాహితీ పురస్కారం".

2016లో.. "విజయభావన" "ఉగాది సాహితీ పురస్కారం" ధుర్ముఖి ఉగాది సందర్భంగా, విజయనగరం,

2016లో.. విజయభావన, విజయనగరం వారిచే "సాహితీ సవ్యసాచి" - బిరుదు,

2016లో.. "అర్పిత" సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ, విశాఖపట్నం వారిచే "ఆంధ్రరత్న" బిరుదు,

2021లో.. కవి సంధ్య సాహిత్య పురష్కారం.

ఇలా ఎన్నో పురస్కారాలు, అవార్డులు అందుకున్నారు. నూట అరవైకి పైగా వివిధ ప్రసిద్ధ సాహితీ సంస్థలు, మరియు ఇతర ప్రముఖ సంస్థలు ఆచార్య సిమ్మన్న సాహితీ కృషిని గుర్తించి ఘనంగా సన్మానించాయి.

**అనితర బాధ్యతలు**

సభ్యులు.. "యు.జి.బోర్డు ఆఫ్ స్టడీస్ ఇన్ తెలుగు" - ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో డాక్టర్ వి.యస్. కృష్ణా కాలేజీ - విశాఖపట్నం, ఆంధ్ర లయోలా కాలేజీ - విజయవాడ, జె.ఎమ్.జె. కాలేజి తెనాలి, ఎమ్.ఆర్. కాలేజి - విజయనగరం, సెంట్ జోసెఫ్ కాలేజి ఫర్ ఉమెన్ - విశాఖపట్నం, వై.యస్.ఎన్ కాలేజి - నరసాపురం, సిద్ధార్థ కాలేజి - విజయవాడ, మొదలైన కాలేజీలు.

సభ్యులు.. "పి.జి. బోర్డు ఆఫ్ స్టడీస్ ఇన్ తెలుగు" - ఉస్మానియా (హైదరాబాద్) ఆచార్య నాగార్జున (గుంటూరు) ఆది కవి నన్నయ (రాజమండ్రి), కృష్ణా (కృష్ణాజిల్లా) మొదలైన విశ్వవిద్యాలయాలు.

**సదస్సులు**

సింగపూర్ దేశంలో సింగపూర్ తెలుగు సమాజం, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, లోక్నాయక్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, మలేషియా తెలుగు సంఘం సారథ్యంలో

జరిగిన 5వ ప్రపంచ తెలుగు సదస్సుకు హాజరయ్యారు.

"తానా " (తెలుగు అసోషియేషన్ నార్త్ అమెరికా) డెట్రాయిడ్, మిషిగన్ రాష్ట్రం, అమెరికా సభలకు హాజరయ్యారు..

**చివరగా**

సిమ్మన్న గారు జీవితంలో అనుకున్న దానికన్నా ఎక్కువే సాధించారు, ఆశించిన దానికన్నా ఎక్కువే గుర్తింపు పొందారు.. ఎంతో మంది ప్రముఖులచే ప్రశంసలు, అవార్డులు, సన్మానాలు పొందారు.. సిమ్మన్న గారు ఓ సాహిత్య శిఖరం, ఆయన రచనలకంటే ఉన్నతమైనది, మహోన్నతమైనది ఆయన వ్యక్తిత్వం..

భాష నశించిపోతే జాతి నశించిపోతుందని, చరిత్ర, సంస్కృతులు కాలగర్భంలో కలిసిపోతాయని, అశ్రద్ధ చేస్తే తెలుగు భాష మరుగున పడిపోతుందని, సిమ్మన్న గారు తెలుగు భాష, సాహిత్య ఔన్నత్యాన్ని అందరు గుర్తించేలా ఎన్నో రచనలు చేసినారు.. ఎందరో విద్యార్థులకు సాహిత్యాభిలాషులకు మార్గదర్శకులయ్యారు..

సిమ్మన్న నిరంతరం భాషా సాహిత్య వ్యాసంగంలో వుంటారు, భాషా, సాహిత్య కృషి చేస్తున్నారు.. ఆయన సాహిత్యం దేశమంతా విస్తరించడమే కాకుండా విదేశాలలో సైతం పరిమళించింది.. ఆయనతో కొద్దిసేపు మాట్లాడిన వారు, ఎంతో కొంత తెలుగు భాష గురించి సాహిత్యం గురించి తెలుసుకుంటారు అనడంలో అతశయోక్తి ఏమీ లేదు..

ప్రాచీన సాహిత్యానికి సంబంధించి కానీ, ఆధునిక సాహిత్యానికి సంబంధించి కానీ, వ్యాకరణానికి సంబంధించి కానీ, భాషా చరిత్రకు సంబంధించి కానీ, భాషా శాస్త్రానికి సంబంధించి కానీ, సాహిత్య విమర్శకు సంబంధించి కానీ, ఏదో ఒక రంగంలో నిష్ణాతులు అన్పించుకున్నవారు పెక్కుమంది వున్నారు. అయితే పైన పేర్కొన్న అన్ని అంశాల్లోనూ, నిష్ణాతులు ఆచార్య సిమ్మన్న.

తెలుగు భాష మరియు సాహిత్య ఔన్నత్య పరిరక్షణకై అహర్నిశలు కృషిచేస్తున్న ఆచార్య వెలమల సిమ్మన్న గారికి శుభాభినందనలు తెలియచేస్తూ..

మధుసూదన్ మామిడి
కరీంనగర్
సెల్ నం.8309709642
9701195116.

## ఫూల్ బాగ్ లోనే మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా కేంద్రంగా ఉన్న ప్రభుత్వ స్థలమైన ఫూల్ బాగ్ స్థలంలోనే ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నిర్మించాలని సిపిఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం స్థానిక సీపీఐ కార్యాలయం లో జరిగిన విలేఖరుల సమావేశం లో సిపిఐ నేతలు వైఎస్ భద్రం, తాకాశి వెంకటేశ్వరరావు, కోరుబిల్లి శంకర్రావు, కోన లక్ష్మణ, యన్నం శెట్టి సూరిబాబు,ముల్లేటి గోపాల రమణ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫుల్ బా గ్ స్థలం ప్రభుత్వం దేవాదాయ శాఖ కు చెందిన స్థలం గా సుప్రీం కోర్టు తీర్పు యిచ్చిందని దానికి సంబందించిన అడ్డంకులు అన్ని తొలిగిపోయినందున అస్థలం స్థానిక 200 పడకల ఆసుపత్రికు అనుకొని పట్టణ నడిబొడ్డులో ఉన్న ప్రభుత్వ స్థలంగా నిర్ధారించబడి నందున పూల్ బాగ్ స్థలంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మిస్తే ఆసుపత్రి అనుసంధానంగా జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. పేద రోగులకు సేవలు అందించడమే కాకుండా జిల్లా కేంద్రమైన అనకాపల్లి ఎంతో అభివృద్ధి చెందుతుందని అభిప్రాయంవెలబుచ్చారు .

పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ సత్యవతి పునరాలోచించి మాకవరపాలెం దగ్గర భీమ పోయిన పాలెం లో కాకుండా అనకాపల్లిలో అన్ని విధాలా అనువైన పూల్ బాగ్ స్థలంలో మెడికల్ కాలేజీ నిర్మిస్తే ఎంతో ఉపయోగ ఉంటుందని అన్నారు.ఎంపీ సత్యవతి సీఎం జగన్మోహన్ రెడ్డి స్థానిక మంత్రి గుడివాడ అమర్నాథ్ ,అనకాపల్లి లో మెడికల్ కాలేజీ నిర్మించే దిశగా ఆలోచించి అనకాపల్లి అభివృద్ధికి తోడ్పడాల్సిందిగా సిపిఐ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

# ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నా మంకీపాక్స్ కేసులు

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా మంకీపాక్స్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం పంచవ్యాప్తంగా కేసులు 70వేల మార్క్‌ను దాటాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. రాబోయే రోజుల్లో ఈ మహమ్మారి కారణంగా ప్రపంచం మొత్తం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. కేసులు కాస్త తగ్గినట్లు అనిపించినా.. జాగ్రత్తలు తీసుకోవడం ఆపొద్దని సూచించింది. గతవారం మంకీపాక్స్ కేసులు పెరిగిన దేశాల్లో.. అమెరికా కాంటినెంట్ దేశాలున్నాయి. చీఫ్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసన్ సైతం హెచ్చరికలు జారీ చేశారు.ప్రపంచవ్యాప్తంగా కేసుల్లో తగ్గుదల ఉన్నప్పటికీ.. ఈ అంటువ్యాధి అత్యంత ప్రమాదకరమైన సమయం ఇది కావొచ్చన్నారు. ప్రపంచవ్యాప్తంగా కేసులు తగ్గముఖం పడుతుండగా.. గతవారం 21 దేశాల్లో కేసులు పెరిగాయన్నారు. అమెరికా ఖండంలోని దేశాల్లో ప్రపంచవ్యాప్తంగా మొత్తం కేసుల్లో 90శాతం గుర్తించారు. మంకీపాక్స్ కేసులు తగ్గుముఖం పట్టే సమయం అత్యంత ప్రమాదకరమని టెడ్రోస్ పేర్కొన్నారు. ఎందుకంటే ఈ సమయంలో వైరస్ తగ్గిందని భావించి జాగ్రత్తలు తీసుకోవడం మానేస్తామని.. దీంతో మళ్లీ పెరిగే ప్రమాదం ఉంటుందన్నారు. పరీక్షల సామర్థ్యం పెంచడంతో పాటు నిఘా వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేస్తుందన్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
ప్రకటన నెం. eT-SrDME-WAT-240-2022
పని పేరు: విశాఖపట్నం రైల్వే స్టేషన్‌తోపాటు వాల్తేరు డివిజన్ నందలి కోచింగ్ డిపోతో కలుపుకుని వేస్ట్ మేనేజుమెంట్ మరియు రీసోర్స్ రికవరీ అమలుపరచుట మరియు నిర్దేశిత ప్రదేశం వద్ద పొడి చెత్త ట్రీట్‌మెంట్ సదుపాయం ఏర్పాటు అయిదు సంవత్సరాల కాలం నిర్వర్తించుట.
సుమారు పని విలువ: ₹ 7,30,000/-, బయానా: ₹25,000/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 2,360/-, కాంట్రాక్టు కాలం: 05 సంవత్సరాలు.
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 04.11.2022న 1500 గంటలకు
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాయివ్వటమైనది.
సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు/వాల్తేరు
PR-599/N/22-23

# మృతురాలు కుటుంబానికి అండగా ఉంటా : తిప్పల వంశి రెడ్డి



గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 74 వ వార్డు పరిధిలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో గత నాలుగు రోజులు కిందట విద్యుత్ షాక్ తగలి అక్కడే విధులు నిర్వహిస్తున్న ఆయా మృతి చెందడం చాలా దురదృష్టకరమని జిల్లా సోషల్ మీడియా కన్వీనర్, ఆ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి విచారణ వ్యక్తం చేశారు. గురువారం వసతి గృహాన్ని పరిశీలించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను అక్కడి వార్డెన్ ను, ఇతర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వంశి రెడ్డి మాట్లాడుతూ ఈ వసతీ గృహం 1986లో స్థాపించబడిందని అన్నారు. దసరా సెలవులు కావడంతో విద్యార్థులందరూ తమ తమ సొంత ఊర్లకు వెళ్లారని చెప్పారు. విద్యార్థులు వచ్చేసరికి గదులన్నీ శుభ్రంగా ఉండాలనే కారణంతో ఇక్కడి ఆయా శుభ్రం చేస్తుండగా కరెంటు షాక్ తగిలి చనిపోయిందని ఇక్కడి వార్డెన్ కే ఏ మంగమ్మ తెలిపారన్నారు. ఇటువంటి దుర్ఘటనలు మళ్లీ పునరావతం కాకుండా తగిన చర్యలు జాగ్రత్తలు చేపట్టాలని వార్డెన్ మంగమ్మకు అలాగె అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి సూచించారు. మృతి చెందిన ఆయమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ వై నాయుడు, దుర్గారెడ్డి, సీతారాం, నర్సీపట్నం నాయుడు, ఎం శ్రీనివాస్, మోహన్, ఎన్ అనురాధ, ఎన్ నాగమణి, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నాడు-నేడు పనులు వేగవంతం చేయండి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో నాడు - నేడు క్రింద రెండవ విడతలో చేపడుతున్న జూనియర్ కళాశాలలు, పాఠశాల ల్లోని నిర్మాణ పనులు వేగవంతం చేయాలని పాఠశాల విద్య ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం ఆయన సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు జి.శ్రీనివాసులు,పాఠశాల విద్య కమీషనర్ సురేష్ కుమార్, పాఠశాల వసతులకల్పన కమిషనర్ కె. భాస్కర్ లతో కలిసి నాడు-నేడు రెండవ విడత కార్యక్రమం, అదనపు తరగతి గదులు నిర్మాణం, ప్రహరీ గోడలు, మౌలిక వసతుల కల్పన, రివాల్వింగ్ ఫండ్ జమ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, జిల్లా విద్యా శాఖాధికారులు, సమగ్ర శిక్షణ అదనపు పథక సమన్వయకర్తలు, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాడు- నేడు కార్యక్రమం క్రింద జిల్లాలో చేపడుతున్న అదనపు తరగతి గదులు, ప్రహరీగోడల నిర్మాణాలు త్వరితగతిన పూర్తికావాలని అన్నారు. నాణ్యత లోపం లేకుండ పారదర్శకంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. నిర్మాణ పనులకు నిధుల కొరత సమస్య లేకుండ చర్యలు తీసుకుంటామన్నారు. వర్షాలు కారణంగా నిర్మాణ పనులు ప్రారంభమై పునాది స్థాయిలో తీసిన గుంతలు నీటితో నిండి ఉన్న చోట ప్రమాదాలు జరగకుండా రేడియం రిబ్బన్, బారికేడ్లను ఏర్పాటు చేసి భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాటశాలల్లో డ్రాపౌట్స్ ఉన్న చోట వాస్తవ పరిస్థితిని విచారించి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో నాడు - నేడు నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. సిమెంట్ కొరత కారణంగా నిర్మాణాలకు అవసరం మేరకు సిమెంట్ సరఫరా చేయాలని కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, జిల్లా గ్రామీణ సరఫరా ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర్, జిల్లా వృత్తి విద్యా అధికారి డి.మంజుల వీణ, ఏ పి ఓ వై.శంకర్ రావు, సర్వ శిక్షా అభియాన్ డి ఈ డి.కిషోర్ కుమార్ ,గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి శాంతిస్వర్, తదితరులు పాల్గొన్నారు.

## "ఏకలవ్య" జాబితా విడుదల చేయండి



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని ఏకలవ్య పాఠశాలల్లో విద్యా బోధన కోసం ఎంపికైన ఉపాధ్యాయుల జాబితా ప్రకటన చేసి, నియామకాలు చేపట్టాలని అభ్యర్థులు, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు తాడంగి సాయిబాబు, పాలక రంజిత్ కుమార్ లు జేసీ ఆనంద్ ను కోరారు.ఈమేరకు కలెక్టర్ కార్యాలయం లో జేసీని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ ఈరోజే ఎంపికైన అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని తెలిపారు.జేసీ కు అభ్యర్థులు, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

# పిఠాపురంలో ఆకట్టుకుంటున్న కృష్ణంరాజు విగ్రహం



పిఠాపురం, (విశాఖ సమాచారమ్): హీరోలు మీద ఉన్న అభిమానాన్ని తన అభిమానులు వివిధ రకాలుగా చూపించుకుంటూ ఉంటారు. అలాగే పిఠాపురం నియోజకవర్గానికి పిఠాపురం పట్టణానికి చెందిన ఇద్దరు అభిమానులు కృష్ణంరాజు కుటుంబం పై ఉన్న అభిమానాన్ని తమదైన శైలిలో చూపించుకున్నారు. యువ శిల్పి కాగితాల కృష్ణతన స్వగ్రామం పిఠాపురంలో తయారుచేసిన రెబల్ స్టార్ కృష్ణంరాజు విగ్రహం అందర్నీ ఆకట్టుకుంటుంది. ఆయనే ప్రత్యక్షంగా ఎదురుగా ఉన్నట్లుగా అనిపిస్తుంది.

వారసత్వంగా వస్తున్న శిల్పకలను తనదైన శైలిలో కొత్త మెరుగులను దిద్దుతూ అందరిని అబ్బురపరుస్తుంది. ఈ యువ శిల్పి కాగితాల కృష్ణ ప్రస్తుతం కళాఖండం రెబల్ స్టార్ కృష్ణంరాజు విగ్రహం అందరినీ ఆకట్టుకుంటుంది.పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం పట్టణానికి చెందిన స్వర్గీయ శిల్పి కాగితాల కృష్ణ వారి మనవడు యువ శిల్పి తాను వారి తండ్రిగారి అభిమాన నటుడైన రెబల్ స్టార్ కృష్ణంరాజు విగ్రహాన్ని తీర్చిదిద్దడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తమ అభిమానాన్ని చాటుకున్నానని సంతోషాన్ని వ్యక్తం చేశారు.కృష్ణంరాజు విగ్రహాన్ని తీర్చిదిద్దడంతో తనకు మంచి పేరు రావడంతో పాటు ఆయన అభిమానులను ఎంతగానో అలరించిందని ఒంగోలులో జరిగిన జాతీయ స్థాయి ఆర్ట్ ఎగ్జిబిషన్లో లో ఆయన విగ్రహాన్ని ప్రదర్శనకు ఉంచినప్పుడు ఎంతోమంది అభిమానులు తమ యొక్క సంతోషాన్ని వ్యక్తం చేశారని ఆయన తెలియజేశారు. తమ తాతల దగ్గర నుంచి మాకు ఈ శిల్పకళ వారసత్వంగా వస్తుందని తమ తాతగారైన కాగితాల కృష్ణ నుండి తమ నాన్నగారు కాగితాల కామేశ్వరరావు వారు నుండి తాము ఈ శిల్పకలను నేర్చుకున్నానని తెలిపారు. ప్రత్యేకంగా కృష్ణంరాజు కుటుంబం పై ఉన్న అభిమానంతో తన యొక్క అభిమానాన్ని ఈ విధంగా చూపించుకున్నానని చెప్పారు. పిఠాపురం నియోజవర్గం చెందిన రాయల్ రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ సీకోలు రాజశేఖర్ మరియు వారి బృందం వచ్చి తనను ప్రత్యేకంగా సత్కరించడం మరింత సంతోషకరంగా ఉందని తెలియజేశారు. అక్టోబర్ 23న హీరో ప్రభాస్ పుట్టినరోజు ఉన్నందున ఆయనకి స్వయంగా తన చేతుల మీదగా కృష్ణంరాజు గారి విగ్రహాన్ని తన అభిమాన నటుడు ప్రభాస్ కి అందజేయాలన్న కోరికతో తన సొంత డబ్బులతో విగ్రహాన్ని తయారు చేసి తన అభిమాన హీరో పై ఉన్న తన అభిమానాన్ని చాటుకున్నారు.

## డైట్ కళాశాలలో సినిమా బృందం ప్రమోషన్




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కాలేజీలో ఈ నెల 14 తేదీన విడుదల కాబోతున్న "బాయ్ ఫ్రెండ్ ఫర్ హైయిర్ " సినిమా బృందం కాలేజీ విద్యార్థులను కలసి తమ సినిమా గురించి తెలియచేసి విద్యార్థులతో డాన్స్ చేసి అలరించారు . త మ సినిమాను అందరు తప్పక ఆదరించాలని కోరారు .కళాశాల చాల సుందరముగా వున్నదని ఇన్ఫ్రాస్ట్రక్చర్ ,మ్యూజిక్ హాల్ చాల బాగున్నాయని ప్రశంసించారు .ఈ చిత్ర హీరో విస్వంత్ ,హీరోయిని మాళవిక ,డైరెక్టర్ కంబంపాటి సంతోష్ ,సుదర్శన్ ,నిర్మాత వేణుమాధవ్ ,నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .చిత్రబృందం నకు కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.నరసింహం సన్మానించి .ఈ చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## వివేకా హత్య కేసులో షాకింగ్ మలుపు

అమరావతి: ఏపీ సీఎం జగన్ చిన్నాన్న మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో అప్రూవర్ ఉన్న డ్రైవర్ దస్తగిరి మరోసారి కడప ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వారం రోజుల కిందట తన ఇంటి పెంపుడు కుక్క అకస్మాత్తుగా చని పోయిందని ఇందులో ఏదో కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. అంతేకాదు.. ఆయన చాలా కీలకమైన విషయాన్ని కూడా వెల్లడించడం.. ఇప్పుడు సంచలనంగా మారింది. వివేకానందరెడ్డి హత్యకేసులో అప్రూవర్గా ఉన్న డ్రైవర్ దస్తగిరి వారంలో మూడు సార్లు.. కడప ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తాజాగా పులివెందుల నుంచి కడప వచ్చిన దస్తగిరి ముందుగా సీబీఐ అధికా రులను కలిసి తనకు ఎదురవుతున్న ముప్పును వివరించారు. అనంతరం కడప ఎస్పీ కార్యాలయానికి వెళ్లి లిఖిత పూర్వక ఫిర్యాదు అందజేశారు.వారం రోజుల కిందట తన ఇంటి పెంపుడు కుక్క అకస్మాత్తుగా చనిపోయిందని ఇందులో ఏదో కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు.

ఈ నెల 2న తన ఇంటి పెంపుడు కుక్క చనిపోతే.. 6వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు ఆరుగురు ఇన్నోవా కారులో తన ఇంటి వద్దకు వచ్చి కుక్కను కొంటామని అడిగారని ఫిర్యాదులో పేర్కొన్నారు.తాను ఇంటి వద్ద లేని సమయం చూసి అడిగి వెళ్లారని కుక్క చనిపోవడం ఆరుగురు ఇంటికి రావడం చూస్తే ఏదో అనుమానం కలుగుతోందని ఫిర్యాదులో వివరించారు.వాటిపై విచారణ చేయాలని కోరుతూ జిల్లా ఎస్పీ అన్బురాజన్ దస్తగిరి ఫిర్యాదు చేశారు. రెండు రోజుల కిందటే తన గన్మెన్ల మార్పు అంశంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కడప ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు అందజేసిన దస్తగిరి.. ఇప్పుడు మళ్లీ మరోమారు ఫిర్యాదు అందజేయడం చర్చనీయాంశమైంది.ఇదే విషయాలను ప్రస్తావిస్తూ కడపలోని సీబీఐ అధికారులకు కూడా లేఖ అందజేశారు. సీబీఐ అధికారులతో ఇంకా చాలా విషయాలను దస్తగిరి వివరించినట్టు తెలిసింది.

## చిల్లపేట శ్మశాన వాటికను ఆధునీకరించండి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ పరిది చిల్లపేట కు సంబంధించిన పక్క పక్కగ్రామాల ప్రజలు చిల్లపేట, జీరు పేట, రెల్లివీధి, ఎస్. సి. కాలనీ అనేకమంది ప్రజలకు ఈ స్మశాన వాటిక లోనే కర్మకాండలు చేస్తారు, అనేక దఫాలు ఈ సమస్యపై పెద్దలు కూడా సంబంధిత అధికారులకు చెప్పినప్పటికీ అతీ గతీ లేదని రెడ్డి సంగం యూత్ అధ్యక్షులు, 2వ వార్డు జనసేన నాయకులు నీలాపు శంకర్ రెడ్డి అన్నారు. వర్షాకాలంలో పుర ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ స్మశాన వాటిక చాలా దారుణంగా తయారయింది, ఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్ళు తెరిచి, ఇక్కడ ప్రజలకు సరైన న్యాయం చేస్తారని కోరుతున్నామని తెలిపారు.

# సుప్రీంకోర్టులో హిజాబ్ వ్యాజ్యం



న్యూఢిల్లీ: కర్ణాటకతోపాటు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిన హిజాబ్ వ్యవహారంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు వేర్వేరు తీర్పులిచ్చారు. నిషేధాన్ని జస్టిస్ హేమంత్ గుప్తా సమర్థించగా.. జస్టిస్ దులీప్ మాత్రం ఇది సరికాదన్నారు. విద్యాసంస్థల్లో హిజాబ్ ధరించడాన్ని కర్ణాటక ప్రభుత్వం నిషేధించగా తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వ నిర్ణయాన్ని ఆ రాష్ట్ర హైకోర్టు సమర్థించింది. దీంతో ఈ కేసు సుప్రీంకోర్టుకు చేరింది. అక్కడ కూడా ఏకాభిప్రాయం కుదరకపోవడంతో విస్తృత ధర్మాసనానికి బదిలీ కాబోతోంది.

తరగతి గదుల్లో హిజాబ్ ధరించడాన్ని నిషేధిస్తూ కర్ణాటక ప్రభుత్వం ఉత్తర్వులు.. వాటిని సమర్థిస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం భిన్నమైన తీర్పునిచ్చింది. ఒక న్యాయమూర్తి ఈ నిషేధాన్ని సమర్థించగా.. మరొకరు వ్యతిరేకించారు. దీంతో విస్తృత ధర్మసనానికి ఈ కేసును పంపించాలని వారు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కు సిఫార్సు చేశారు.హిజాబ్ నిషేధం ఉత్తర్వులను కొట్టేయాలన్న పిటీషనర్ల అభ్యర్థనను జస్టిస్ హేమంత్ గుప్తా తోసి పుచ్చారు. కర్ణాటక హైకోర్టు తీర్పును సమర్థించారు. అయితే ద్విసభ్య ధర్మాసనంలోని మరో న్యాయమూర్తి జస్టిస్ ఎస్.ధులియా కర్ణాటక హైకోర్టు తీర్పును రద్దు చేశారు. ఇద్దరు న్యాయమూర్తులు భిన్నమైన తీర్పులు ఇవ్వడం.. విస్తృత ధర్మాసనానికి ఈ అంశాన్ని సిఫార్సు చేయడంతో ఇప్పుడు ఈ కేసుపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది..'హిజాబ్' మా హక్కు అంటూ ముస్లిం విద్యార్థినులు చేసిన ఆందోళన ఉధృతంగా మారింది. వారికి పోటీగా హిందూ మతానికి చెందిన విద్యార్థి నులు కాషాయ కండువాలు ధరించి విద్యా సంస్థలకు హాజరయ్యారు. దీంతో విద్యా సంస్థల్లో మతపరమైన దుస్తులు ధరించడానికి వీల్లేదని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే హిజాబ్ ధరించడం మా హక్కు అంటూ ముస్లిం విద్యార్థినులు మరింత ఆందోళన నిర్వహించారు. దీంతో వీరికి రాజకీయ పార్టీలు మరికొందరు అండగా నిలవడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. రాష్ట్రంలోని ఉడుపు మండ్య తో పాటు పలు జిల్లాలో తీవ్ర ఆందోళనలు జరిగాయి.

**హిజాబ్ అంటే ఏమిటీ?**

హిజాబ్ అంటే తెర.. మహిళలు జట్టును మెడను ఏదైనా బట్టతో కప్పి ఉంచడాన్ని 'హిజాబ్ ' అంటారు. ముఖం మాత్రం కనిపిస్తుంది. బురఖా అంటే స్త్రీల శరీరం పూర్తిగా కప్పబడి ఉంటుంది. బురఖా దరిస్తే మహిళ శరీరంలోని ఏ భాగం కనిపించదు. చాలా దేశాల్లో దీనిని అబాయా అని కూడా అంటారు. నికాబ్ అనేది ఒక రకమైన క్లాత్ మాస్క్. ఇది ముఖంపై ఉంటుంది. ఇందులో మహిళ ముఖం కనిపించదు. కానీ కళ్లు మాత్రమే కనిపిస్తాయి.1983 కర్ణాటక ప్రభుత్వం విద్యాహక్కు చట్టం చట్టం ప్రకారం విద్యార్థులంతా యూనిఫాం(ఒకే తరహా దుస్తులు)ను ధరించాలి. సెక్షన్ 133(2) ప్రకారం ప్రభుత్వం పాఠశాలల్లో ఈ నిబంధన ఉండగా.. ప్రైవేట్ స్కూళ్లల్లో తమకు నచ్చిన యూనిఫాం ను ఎంచుకోవచ్చు. అయితే అధికారులు ఎంపిక చేసిన యూనిఫాం నే విద్యార్థులు ధరించాలి. అయితే అడ్మినిస్ట్రేటివ్ కమిటీ యూనిఫాం ఎంపిక చేయకపోతే సాధారణ దుస్తులను ధరించాలి. అయితే సమానత్వం సమగ్రత ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే రీతిలో మాత్రం ధరించకూడదు. అయితే కొన్ని విద్యాసంస్థల్లో తమకిష్టమొచ్చిన రీతిలో విద్యార్థులు దుస్తులు ధరించడంపై విద్యాశాఖ అభ్యంతరం తెలిపింది. కర్ణాటక రాష్ట్రంలోని ఉడుపి చిక్కమగళూరుల్లోని విద్యాసంస్థల్లో విద్యార్థులు హిజాబ్స్ ధరిస్తూ తరగతులకు హాజరయ్యారు. దీంతో హిందూ సంఘాలు దీనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అయితే హిజాబ్స్ ధరించిన విద్యార్థులు ఆ డ్రెస్ ధరించడం మా హక్కు అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనకు ప్రతిగా హిందూ మతానికి చెందిన విద్యార్థులు కాషాయ కండువాలతో స్కూళ్లకు వచ్చారు. అంతేకాకుండా ర్యాలీలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఉడుపి కుండాపూర్లో కొందరు బాలబాలికలు కాషాయ కండువాలు ధరించి 'జై శ్రీరామ్' అంటూ నినాదాలు చేశారు.ఈ వ్యవహారం పెనుదుమారం రేపడంతో హక్కుల కోసం కొందరు విద్యార్థులు కోర్టుకు వెళ్లారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది.

# జాతీయ విపత్తుల నివారణ దినోత్సవంలో పాల్గొన్న మేయర్ గొలగాని



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇటీవల కాలంలో తీర ప్రాంతాలు తీవ్ర తుఫాన్ లాంటి విపత్తులు జరుగుతుండడం మనం చూస్తూనే ఉన్నామని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె 1 వ జోన్ భీమిలి సెంటెన్స్ స్కూల్లో జాతీయ విపత్తుల నివారణ దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ మరియు జపాన్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన విపత్తుల ఎదుర్కోవడం పై విద్యార్థులకు మాక్ డ్రిల్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జాతీయ విపత్తుల పై అవగాహన కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ముఖ్యంగా విద్యార్థులకు విపత్తుల సమయంలో విపత్తు తీవ్రతను తగ్గించే విధంగా లేదా రక్షణ పొందే విధంగా తర్ఫీదు ఇవ్వవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2014లో విశాఖపట్నంలో హుదూద్ లాంటి విపత్తుల తీవ్రతను మనందరమూ కళ్లారా చూశానని, ఇటువంటి విపత్తులు సంభవించినప్పుడు ప్రాణ ఆస్తి నష్టం కలగకుండా ఎస్ ఆర్ యు, జీవీఎంసీ జపాన్ ప్రభుత్వం మద్దతుతో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అందుకు యుఎన్డిపి విశేష కృషి చేస్తుందన్నారు. విపత్తులు అనేవి అనేక రూపాలలో వస్తాయని భూకంపము, సునామి, తుఫాన్ అలాంటి విపత్తులను ఎదుర్కొనేందుకు విద్యార్థులతో పాటు ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని, గత నలభై సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక విపత్తులను చవి చూసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా సెంటెన్స్ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన వివిధ రకాల విపత్తులను ఎదుర్కొనే మాక్ డ్రిల్ ఎంతో ఆకట్టుకుందని మేయర్ తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు నగరంలో ప్రతి స్కూల్ విద్యార్థులకు అవగాహనలు కల్పించినట్లు అయితే చాలావరకూ ప్రాణ ఆస్తి నష్టాన్ని తగ్గించుకో కలుగుతోందని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో సెంటెన్స్ స్కూల్ ప్రిన్సిపల్ మేరీ జ్యూడిన్ శాంతి, యూ.ఎన్.డి.పి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సుభాన్ తండన్, అడిషనల్ కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ప్రోగ్రాం డైరెక్టర్ రాజమణి, స్థానిక కార్పొరేటర్ గంటా అప్పలకొండ, గంటా నూకరాజు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవల్ ఏజెంట్లను నియమించండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అన్ని రాజకీయ పార్టీల వారు బూత్ లెవెల్ ఏజంట్లను నియమించి తెలియజేయాలని సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. గురువారం, కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జేసి మాట్లాడుతూ, ఓటర్లను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ బూత్ ల మార్పులు, చేర్పులపై లిఖిత పూర్వక నివేదికలు అందజేయాలని సూచించారు. అదేవిధంగా, ఓటర్ల నమోదు, సవరణలు, తొలగింపులు, ఆధార అనుసంధానం తదితర అంశాలపై అవగాహన పెంచుకొని ఓటర్లను చైతన్య పరచాలని, ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

అదేవిదంగా 2022 నవంబర్ ఒకటవ తేదీ ప్రాతిపదికగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టబద్రుల శాసన మండలి నియోజకవర్గం ఎన్నికలకు ఓటర్ల జాబితా తయారీలో సహకరించాలని జేసి కోరారు. ఈ నెల ఒకటవ తేదీ నుండి నవంబర్ 11 వరకు ఫారం 18 ద్వారా ఓటర్ గా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. నవంబర్ 11న డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఉంటుందని, 23వ తేదీ నుండి క్లైమ్స్ మరియు అభ్యంతరాలు స్వీకరిస్తారని, డిసెంబర్ 25వ తేదీన వాటిని పరిష్కరించటం జరుగుతుందని, తుది జాబితా 30వ తేదీన ప్రకటించటం జరుగుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల వారు చేసిన పలు సూచనలను నమోదు చేసుకున్నారు. ముఖ్యంగా కొన్ని మండాలలకు చెందిన పలు గ్రామాల ఓటర్లు ఐదు నుండి 14 కిలోమీటర్ల దూరం వెళ్లి ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని ఆయా ప్రతినిధులు జేసి దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సమావేశంలో వైఎస్సార్ సిపి తరుపున ఎస్. రాంబాబు, ఎస్. మంగలన్న దొర, టిడిపి తరుపున గిడ్డి ఈశ్వరి, వి. గణపతి, కే. కొండబాబు, కే. కల్యాణం, సిపిఎం తరుపున పాంగి లక్కు, బిజెపి తరుపున పాంగి రాజా రావు, కాంగ్రెస్ తరుపున ఎన్. నాగరాజు, కృష్ణా రావు, తహసిల్దార్, వి. త్రినాధరావు నాయుడు, పర్యవేక్షకులు నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖను రాజధానిగా ప్రతి ఒక్కరూ స్వాగతించండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు అధికార వికేంద్రీకరణలో భాగంగా విశాఖను పరిపాలన రాజధానిగా ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరు మద్దతు పలకాలని అనకాపల్లి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పలకా యశోద పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ లోనున్న మార్కెట్ కమిటీ సమావేశ హాలులో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 15న విశాఖలో జరుగుతున్న విశాఖ గర్జన ర్యాలీ విజయవంతం చేసేందుకు వర్తకులు కార్మికులు మేధావి వర్గం అంతా కూడా ర్యాలీలో పాల్గొనాలని కోరారు. పార్టీలకతీతంగా జిల్లాలోని ప్రజలంతా ఉద్యమించాలని ఆమె కోరారు. మూడు రాజధానులు ఏర్పాటు కావడం వల్ల ప్రాంతీయ విభేదాలు తలెత్తవని దూర దృష్టితో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విశాఖపట్నం పరిపాలన రాజధానిగా చేయాలని సంకల్పించారు అన్నారు. రాష్ట్ర వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు పలకా రవి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికార వికేంద్రీకరణతో రాష్ట్రంలో మూడు రాజధానులు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు అన్నారు. అమరావతి తో పాటు న్యాయ రాజధానిగా కర్నూలు పరిపాలన రాజధానిగా విశాఖపట్నం ను ఏర్పాటుచేసి మూడు ప్రాంతాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. బ్రదవులు విద్యావంతులు రౌండ్ టేబుల్ సమావేశంలో ఉత్తరాంధ్ర వెనుక పడుతున్న గురించి చర్చించారన్నారు. భౌగోళికంగా అన్ని వనరులు ఉన్న ఉత్తరాంధ్ర అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. ఇది గమనించే ముఖ్యమంత్రి జగన్ దృష్టితో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి మూడు రాజధానుల లో భాగంగా విశాఖను పరిపాలన రాజధానిగా చేసి ఉత్తరాంధ్ర అభివృద్ధికి నాంది పలుకుతున్నారని అన్నారు. విశాఖ గర్జన బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు భారీ ఎత్తున ర్యాలీ జరుగుతుందని అన్ని వర్గాల వారు ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశ అనంతరం ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న కార్మికు, గుమస్తా సంఘాల నాయకులు మహాత్మ గాంధీ విగ్రహం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ యశోదకు సంఘీభావం పలుకుతూ విశాఖ గర్జన లో మార్కెట్ వర్గాలు పాల్గొంటారని హామీ ఇచ్చారు. అంతేగాక మూడు రాజధానుల ముద్దు ఒక రాజధాని వద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరక సోమినాయుడు, డైరెక్టర్లు శోభ, శ్యామల, తదితరులతో పాటు కార్మిక సంఘాల నాయకులు పాలిమేరమణి, బుద్ధ నాగేశ్వరరావు, గుమస్తాల సంఘం ప్రతినిధి పాలిమేర త్రినాథ రావు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ గర్జనను విజయవంతం చేయండి




**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వికేంద్రీకరణ మద్దతుగా విశాఖ గర్జన కు 9 వ వార్డు లో గురువారం విశాలాక్షినగర్ కమిటీ హాలులో సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ సిపి తూర్పు నియోజకవర్గం సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు ,తొమ్మిదోవార్డు కార్పొరేటర్ స్వాతి దాస్ పాల్గొని మాట్లాడారు . ఈ నెల 15న జరగబోయే విశాఖ గర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విశాఖ ప్రజలు జేఏసీ మద్దతుగా అందరూ తరలి రండి, చేయి చేయి కలిపి, మన విశాఖను రాజధానిగా సాధించుకుందాం అంటూ పిలుపు నిచ్చారు .

ఈ కార్యక్రమంలో ఏ.పి.జి.ఐ.సి. అమరావతి డిస్ట్రిక్ట్ చైర్మన్ సత్తి నాగేశ్వర రెడ్డి , రిటైర్డ్ రెవెన్యూ ఎంప్లాయి విశాఖ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ గాంధీ , రామాలయం ప్రెసిడెంట్ సింహాద్రి, వి. రావు , వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజేషన్ , జర్నలిస్ట్ శివ రామ కృష్ణ , తొమ్మిదో వార్డు ప్రెసిడెంట్ నీలాపు రామ్ మోహన్ రెడ్డి , విశాలాక్షి నగర్ వాస్తవ్యలు ఐన సోనీ , ద్వారక సభ్యురాలు కే. భారతీ , రిటైర్డ్ తహసీల్దార్ దాడి సత్యనారాయణ , వార్డు ముఖ్య నాయకులు కళా , కొండమ్మ , కుప్పిలీ ప్రసాద్ , కరుబోతూ తమ్మినాయడు , రాజు , దుండీ శంకర్ , ఉమ్మడి అప్పారావు , పిట్టా రెడ్డి , సింహాచలం గ, భీమ రాజా , మళ్ల అప్పారావు , ఉమ్మడి ఎల్లాజి , దూడ అప్పన్న , వార్డు మహిళా నాయకులు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వార్డు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు డ్వాక్రా మహిళా గ్రూప్ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## OBITUARY



**Smt. Goda Rukmini**

Wife of Late Sri G.V.N. Murty
Born on 01-07-1936
Expired on 07-10-2022 at Visakhapatnam, Andhra Pradesh

***Vaikunta Samaradhana on 18th October, 2022***

The above ritual above will be held at:
Ardee House, 9-30-4, Balaji Nagar, Siripuram, Visakhapatnam - 530 003

| | |
|---|---|
| Goda Surya Narayan & Sunanda | +91 9437041272 |
| Kishore Annavajjhala | +1 (409) 8532220 |
| Goda Ravi Kumar & Chitra | +91 9848070668 |
| Goda Venkata Ramana & Renu | +91 9440186373 |
| Vidhya & Kishore, | Jyoti, Vinay, |
| Godavari & Praveen, | Rahul |


# జనహిత మ్యాట్రిమోనీ

## తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

**విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం**
**9-3-16, పిఠాపురం కోలనీ,**
**(కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు)**
**విశాఖపట్నం-530003**



**తేది : 16-10-2022, (ఆదివారం)**

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
400 మంది వధూవరుల వివరములతో...

**రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :**

**9393949345, 8074541283**

**9030841841 (సాయి గణేష్ : హైదరాబాద్)**


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.